


2లో...

# ఓటరు దరఖాస్తులో మార్పులపై అవగాహన

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 27, నవంబర్ 2022 16 పేజీలు







**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుంటే, అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం విషతుల్యమైన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వాటిని ఆరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించేందుకు తనిఖీలు చేయాల్సిన అధికారులు పత్తా లేకుండా పోవడంతో విక్రయదారులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేపడుతున్నారు. దీంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు.

# కల్తీలు మెరుగు.. తనిఖీలు కరువు



- హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కల్తీ ఆహారం
- ఇష్టారాజ్యంగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వహణ
- నిల్వ చేసిన మాంసంతో వంటకాలు
- కంపుకొడుతున్న వంట గదులు
- వైన్స్‌షాపు పర్మిట్ రూంల్లో జోరుగా కల్తీ
- పట్టించుకోని అధికారులు,
- రోగాల బారిన పడుతున్న జనం

విషతుల్యమవుతున్న నిత్యావసర వస్తువులు

2 లో..

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

3లో...



ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి




2 లో..

సొమ్ము ప్రభుత్వానిది...

# సోకు మిల్లర్లది

కోట్లాది రూపాయల సిఎంఆర్ ధాన్యం మాయం

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

కోదాడ రూరల్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల అమలులో భాగంగా రేషన్ దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు పంపిణీ చేసేందుకు అవసరమైన బియ్యం కోసం రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆయా పరిధిలలోని మిల్లులకు కేటాయించి వారి నుండి నిర్దేశిత సమయంలో బియ్యాన్ని సేకరిస్తుంది. ఈ ప్రక్రియ సాధారణంగా జరుగుతున్నప్పటికీ ఈ ధాన్యం కేటాయింపు కొద్ది మంది మిల్లర్లకు వరప్రదాయనిగా మారింది. ప్రభుత్వం నుండి ధాన్యాన్ని పొందిన మిల్లర్ ఆ ధాన్యాన్ని బియ్యంగా మార్చి సివిల్ సప్లయ్, ఎఫ్‌సిఐలకు అందించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే కొద్ది మంది మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించి ఆ మొత్తాన్ని తమ స్వంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం రెండు సీజన్‌లలో ప్రభుత్వం మిల్లర్లకు సిఎంఆర్ ధాన్యాన్ని కేటాయిస్తుంది. ప్రభుత్వం



# పౌరులు జీవించడానికి సమాన హక్కులు

2 లో..

భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :
భారత రాజ్యంగం ప్రతీ పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కల్పించిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నవంబర్ 26వ తేదిని భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మంధిరంలో భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపకల్పన చేసిన రాజ్యాంగం ప్రతీ పౌరునికి జీవించడానికి సమాన హక్కులు కల్పిస్తుందని రాజ్యాంగ సూత్రాల



# న్యాయ దినోత్సవంపై అవగాహనా సదస్సు

భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :
పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగం ప్రాథమిక విధులు, హక్కులు, వరకట్న నిషేదం చట్టం సంఘంపై ప్రభావం, వివిద చట్టాలపై ప్రతీ విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భువనగిరి న్యాయసేవా సమితి అధ్యక్షులు వి.బాలబాస్కర్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ వి.బుచ్చయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం పుస్తకం చేతబూని అవగతం చేసుకుని రాజ్యాంగం ప్రకారం నడుచుకున్నవారే నిజమైన పౌరులన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులచే రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేయించారు.

## కల్తీలు మెరుగు..తనిఖీలు కరువు..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి వస్తువును కల్తీ చేయడమే కాకుండా, వాటిని మార్కెట్‌లో విక్రయిస్తూ, అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలను పనంగా పెడుతున్నారు. ప్రతి గ్రామంలో హోటళ్లు పుట్టగొడులా వెలుస్తున్నప్పటికి, అందులో తయారు చేసే ఆహార పదార్థాలు నాణ్యమైనవా, కావా అని తనిఖీలు చేయాల్సిన ఫుడ్ సెఫ్టీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం కాదు కాద, తనిఖీ చేసిన దాఖాలు కనిపించడం లేదు. అదేవిధంగా గ్రామాల్లో సైతం ఆర్డర్ల పై మటన్, చికెన్ వంటకాలు చేసి విక్రయిస్తున్నారు. వారు కూడా నాణ్యమైన నూనె, పిండితో పాటు వంటకు ఉపయోగపడే వస్తువులు నాణ్యత లేని వాడుతున్నారు. మటన్, చికెన్ అమ్మకం సమయంలో జీవాల ఆరోగ్యవంతంగా ఉన్నాయా లేదా అని పశు సంవర్ధకశాఖ వైద్యులు పరిశీలించిన తర్వాతనే వాటి అమ్మకాలు చేపట్టాలి. కొందరు అవేమి పట్టించుకోకుండా ధనర్జానే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అడుతున్నారు. హోటళ్లు, మిర్చి బండ్లు, ఫాస్ట్‌ఫుడ్, బేకరి, గప్‌చుప్ బండ్ల వరకు కనీస నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదు. రోజంతా వినియోగించిన నూనె చల్లారిన తర్వాత తిరిగి వాడరాదనే నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. పలు మిర్చి దుకాణాలు, పాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వహకుల తీరుతో ఆరోగ్యం దెబ్బతింటుందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్వహకులు నాణ్యత ప్రామాణాలు పాటించకుండానే తినుబండారాల విక్రయాలు జరుపుతున్నారు. మిగిలిన మాంసం, చికెన్ ఇతర తినుపదార్థాలను డీఫ్రిజ్‌లో నిల్వచేస్తూ, మరుసటిరోజు యదేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రంగులను కలుపుతూ క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతకమైనా రోగాలకు కారణమవుతున్నారు. కొంత మంది యజమానుల ట్రేడ్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌లు లేకుండానే హోటళ్లను నిడిపిస్తున్నారు. మాంసం విక్రయాలు చేసే వారితో బేరం కుదర్చుకుని నిల్వ ఉంచిన మాంసాన్ని తక్కువ ధరకు తీసుకవచ్చి వంటకాలు చేస్తునట్లు ఆరోపణలు ఉన్నాయి. హోటళ్లలో శుభ్రత పరిస్థితి ఆధ్వానంగా తయారైంది. టేబుళ్లు క్లీన్ చేసే సమయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్లేట్లు, గ్లాసులను రెండు బకెట్లలో ముంచేసి శుభ్రం చేయడంతోనే పని కానిచ్చేస్తున్నారు. పరిశుభ్రత పై అనేక హోటళ్లలో చిన్నపాటి గోడవలు కూడా జరుగుతున్నాయి. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేపట్టి ర్యాండమ్‌గా నమూనాలు తీసి, టీపోడి నుంచి పాల వరకు ఇలా ప్రతి ఒక్కదాని పైనా నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం, తనిఖీలు చేయడం చేపట్టాలి. ఈ క్రమంలో నెలకు కనీసం 12 నమునాలను తీసి ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరికి పంపించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి వచ్చిన నివేధిక ఆధారంగా చర్యలు తీసకోవాల్సి ఉంటుంది. కానీ మండలంలో అలాంటి తనిఖీలు అధికారులు చేసిన దఖాలాలు కనిపించడం లేదు. వినియోగారులను మోసాల భారీ నుంచి రక్షిస్తూ, వారిలో చైతన్యం నింపేందుకు గతంలో ఏర్పాటు చేసిన ఆహార సలహా సంఘాలు ప్రస్తుతం నిర్వీర్యమయ్యాయి. ఈ సంఘాల సభ్యులు కల్తీలు, మోసాలను అరికట్టేందుకు మూడు నెలలకొసారి అధికారులతో సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలి. అధికారుల నిఘా కొరవడి, వీటి ఏర్పాటును సైతం పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు చేపట్టి, కల్తీ వ్యాపారాని అడ్డుకట్టు వేయాలనీ స్థానికులు కోరుతున్నారు.

## రాజ్యాంగ గొప్పదనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి**

నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 26 ప్రభాతవార్త

భారతదేశ రాజ్యాంగం యొక్క చరిత్ర, ప్రాముఖ్యత, ఉపోద్ఘతం, రాజ్యాంగ గొప్పదనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, భారత రాజ్యాంగసభ 1949లో నవంబర్ 26వ తేదీన ఆమోదించిందన్నారు. భారతదేశంలోని పౌరులందరిలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకృటించి, ఆ సంవత్సరం నవంబర్ 19 న అధికారికంగా ప్రకటన విడుదల చేశారన్నారు. అప్పటి నుండి నవంబర్ 26 జాతీయ న్యాయ దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అధికారులు వివిధ శాఖల సిబ్బంది తో రాజ్యాంగ ఉపోద్ఘతం చదివించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, కలెక్టరేట్ ఏవో మోతీలాల్ వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సొమ్ము ప్రభుత్వానిది... సోకు మిల్లర్లది

(మొదటి పేజీ తరువాయి..)

నిర్దేశించిన సమయంలో మిల్లర్లు బియ్యాన్ని అందించాల్సి ఉండగా గత స ంవత్సరన్నర కాలంగా కొద్ది మంది మిల్లర్లు బియ్యాన్ని అందించలేదు. ఇందుకు అధికారుల పర్యవేక్షణ లోపమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు దాటినప్పటికీ బియ్యం నిల్వలు అందజేయలేకపోయినా కనీసం సంబంధిత ధాన్యం నిల్వలైనా మిల్లులలో ఉండాలి . కానీ మిల్లర్ల వద్ద ఆ ధాన్యం కాగితాల వరకే ఉంటుంది తప్ప భౌతిక నిల్వలు ఉండడం లేదని గత వారం రోజులుగా జిల్లాలో జరిగిన పరిణామాలను బట్టి అర్ధమవుతుంది. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లుకు చెందిన ఉషశ్రీ రైస్ మిల్ యాజమాన్యం గత మూడు సీజన్‌ల నుండి సిఎంఆర్ కేటాయింపులను పొంది బియ్యాన్ని మాత్రం ప్రభుత్వానికి అందించడం లేదు. అధికారులు తనిఖీలు చేసి రికార్డులలో మాత్రం ధాన్యం ఉన్నట్లుగా మిల్లర్ చూపడంతో అదే రికార్డులను విశ్వసించడం జరిగింది. వాస్తవానికి మిల్లర్ వద్ద ఎలాంటి ధాన్యం నిల్వలు కానీ బియ్యం నిల ్వలు కానీ లేకపోవడంతో అధికారులు మిల్లర్‌తో కుమ్మక్కయ్యారని గుసగుసలు వినబడుతున్నాయి. ఈ మిల్లుకు కేటాయించిన ధాన్యం నిల్వ రూ. 35 కోట్లుగా అధికారులు చెబుతున్నారు. ఈ అంశంపై వివాదం చెలరేగడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లును తనిఖీ చేసి సీజ్ చేశారు. మిల్లు యాజమాన్యంపై రెవిన్యూ రికవరీ చట్టం, క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. కోదాడ పరిధిలో ఇంకనూ రెండు మిల్లుల యాజమాన్యాలు సిఎంఆర్ బియ్యాన్ని అందించడంలో విఫలమయ్యారని అధికారులు తెలిపారు. ఆయా మిల్లుల వద్ద ధాన్యం నిల్వలు ఉండడంతో వారు ప్రభుత్వానికి బియ్యాన్ని పంపించేందుకు సిద్దంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ అధికారుల నియంత్రణ లోపం, పర్యవేక్షణ లోపాలతో ప్రభుత్వ సొమ్ము కోట్లాది రూపాయలను మిల్లర్లు అప్పనంగా వినియోగించుకోవడంపై ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వాలు ఇప్పటికైనా మిల్లర్లకు ధాన్యాన్ని కేటాయించి నిర్దేశిత సమయంలో తిరిగి బియ్యాన్ని ప్రభుత్వానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓటరు దరఖాస్తులో మార్పులపై అవగాహన

నల్గొండ కలెక్టరేట్, నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రణాళికాబద్ధంగా ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ జిల్లాలోని రాజకీయ పార్టీలప్రతినిధులతో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం, తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, తాజామార్పులతో యువత జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1నాటికి 18 సంవత్సరాలు నిండినచో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ జాబితా ప్రతి మూడు నెలలకు ఒకసారి అప్ డేట్ అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు తమ వంతుగా స్వీయ బాధ్యతతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు చేయడంలో కృషి చేయాలని కోరారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలనే లక్ష్యంతోపాటు, ఓటు హక్కు వినియోగంలో అవకతవకలు అరికట్టడంపై ఎన్నికల కమీషన్ దృష్టి సారించిందన్నారు. యన్‌విఎస్‌పి పోర్టల్ ద్వారా, ఓటర్ హెల్ప్ లైన్ ఆప్ ద్వారా కూడా ఓటరు నమోదు చేసుకోవచ్చనీ తెలిపారు. ఫారం 6-బి ద్వారా వందశాతం ఓటర్లు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవడంతోపాటు అర్హులైన నూతన యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఓటర్ల జాబితాలో చనిపోయిన, పెళ్ళి వెళ్ళిపోయిన, డూప్లికేట్‌కార్డు ఓటర్ల తొలగింపులో ప్రజాప్రతినిధులు సహకరించవలసినదిగా కోరారు. ఓటరుజాబితాలో పైన పేర్కొన్న కట్ అప్ తేదీలలో 18 సం.లు నిండిన ఓటర్ నమోదుకు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం అన్ని పోలింగ్‌స్టేషన్‌లలో శనివారం నిర్వహించినట్లు, ఆది వారం కూడా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం 18 సంలు నిండిన నూతన ఓటర్ నమోదుకు పోలింగ్ స్టేషన్ లలో బి.ఎల్. ఓ.లు అందుబాటులో వుంటారని, ఫారం 6ద్వారా అర్హులైన ఓటర్ దరఖాస్తు చేసుకోవాలని, ఓటర్ జాబితా లో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. డిసెంబర్ 3, డిసెంబర్ 4న కూడా పోలింగ్ బూత్ లలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం కు సహకరించాలని, అర్హులైన ఓటర్ లను నూతన ఓటర్‌గా నమోదు చేయుటకు అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం ఓటర్ జాబితాలో నమోదు కు, మార్పులు, చేర్పులకు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 5న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, ఎన్నికల డీటి విజయ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## పౌరులు జీవించడానికి సమాన హక్కులు

(మొదటి పేజీ తరువాయి..)

పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక అంబేద్కర్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ కమిటి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి అమెరికా, లండన్, రష్య, ఆస్ట్రేలియా, హంగేలి, జర్మనీ, కెనడా తదితర దేశాల రాజ్యాంగాలను క్షున్నంగా అద్యయనం చేసి రూపొందించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించడం జరిగిందని, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని తెలిపారు. అనంతరం 73 సంవత్సరాల కాలంలో ప్రజల అవసరాల మేరకు 106 సార్లు సవరించడం జరిగిందని, డాక్టర్ అంబేద్కర్ రాజ్యంగం గురించి మాట్లాడుతూ దేశ ప్రజలకు నేను కత్తి ఇవ్వడంలేదు ఓటు అనే ఆయుదాన్ని ఇచ్చానని దీన్ని వినియోగించి రాజులు అవుతారో లేక అమ్ముకుని బానిసలు అవుతారో మీ ఇష్టం అని చెప్పారన్నారు. అలాగే భారత రత్న అబ్దుల్ కలాం గుడ్లగూబ పగలు చూడలేదు. ఓటు అమ్ముకున్న ప్రజలు ప్రగతిని చూడలేరని ఓటు విలువ ప్రాశస్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజలందరి సంక్షేమమే భారత రాజ్యాంగ లక్ష్యం

**- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి**

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించాని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పాలన న్యాయమూర్తి డాక్టర్ జి.రాధారాణి పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం కోర్టులలోని నిర్మించిన జిల్లా న్యాయమూర్తుల సమావేశ మందిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని



న్యాయమూర్తులను, న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. అంబేద్కర్ నేతృత్వంలో ఏఉరప్రడిన భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ప్రపంచంలోనరి పలు దేశ రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని దేశ పౌరులందరికీ సమాన వికాసానికి తోడ్పడే విధంగా రూకల్పన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జావీద్, న్యాయమూర్తులు శ్యాం, బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, మాజీ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, జిల్లాలోని న్యాయమూర్తులు భానుమతి, నీరజ, రామారావు, కే.దీప, నీలిమ, ముకేష్, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై అవగహన

**అవగాహన కల్పించిన తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు 18 సంత్సరాలు నిండిన విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ తరపున ఓటర్ నమోదుపైన అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ డి.భద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఓటు హక్కు విలువ, ఓటు వేసే విధానం, గరుడ యాప్‌పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. నవంబర్ 25, 26, డిసెంబర్ 3,4 తారీఖులలో కొత్త ఓటర్ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ కలదని విద్యార్థులందరూ తమ ఓటు హక్కు నమోదును వినియోగించుకోగలరని కోరారు. ఈ సందర్భంగా 300 మంది విద్యార్థులకు ఫామ్ 6 అందజేశారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1అండ్2 పిఓలు, ఎస్.శ్యామ్‌ప్రసాద్, డి.వీరన్న, అధ్యాపకులు నరేందర్‌రెడ్డి, వి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

# సర్వీస్ ఛార్జీలు కడతలేరని ట్రాన్స్ ఫార్మర్లకు కరెంట్ కట్

## వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్న ర్ట్రాష సర్కార్ అయినా సర్వీస్ ఛార్జీలు కట్టాల్సిందే అంటున్న ఆఫీసర్లు



*దేవరకొండ, నవంబర్ 26, ప్రభాతవార్త:* రైతులు వ్యవసాయ కనెక్షన్లకు సర్వీస్ చార్జీలు కట్టడం లేదని ట్రాన్స్ కో ఆఫీసర్లు కనెక్షన్లు కట్ చేస్తున్నారు. దేవరకొండ మండలం మైనంపల్లి, కాచారంతో పాటు పలు గ్రామాలకు 2 రోజులు కరెంటు కట్ చేయడంతో వరి , పత్తి పంటలు మొదలగు పలు పంటలు ఎండుతున్నాయని రైతులు అంటున్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఇస్తున్నామని రాష్ట్ర సర్కారు చెబుతున్నా ట్రాన్స్కో మాత్రం సర్వీస్ చార్జీలు వసూలు చేస్తుంది, కొంతమంది రైతులు మాత్రం తమకు సర్కారు ఉచిత కరెంటు ఇస్తుండగా మళ్లీ ఈ సర్వీస్ ఛార్జీలు తమెందుకు కట్టాలని ప్రశ్నిస్తున్నారు. సర్వీస్ చార్జీల గురించి తెలిసిన కొంతమంది చెల్లిస్తుండగా, అసలు సర్వీస్ చార్జీల సంగతి తెలియని వారు కట్టకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. ట్రాన్స్కో సిబ్బంది సంవత్సరం సర్వీస్ ఛార్జీలు చెల్లించాకే తిరిగి కరెంటు ఇచ్చే పరిస్థితి మండలంలో నెలకొంది, దీంతో ట్రాన్స్కో ఆఫీసర్లు కొత్త ఐడియా ఆలోచించి, బకాయిలు ఉన్నచోట రెండు మూడు రోజులు కరెంటు కట్ చేస్తున్నారు. దేవరకొండ మండలంలోని కాచారం గ్రామ రైతులు సర్వీస్ చార్జీలు కట్టడం లేదని 2 రోజులుగా ట్రాన్స్ ఫార్మర్లకు కరెంటు కట్ చేశారు, దీంతో పంటలు ఎండిపోతాయని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్ని రకాలుగా హెచ్చరించిన సర్వీస్ చార్జీలు కట్టకపోవడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో ట్రాన్స్ ఫార్మర్లకు కరెంట్ కట్ చేస్తున్నామని ట్రాన్స్కో ఆఫీసర్లు చెబుతున్నారు. ఇంకా మండలంలో ఎన్నో గ్రామాలలో వ్యవసాయ కనెక్షన్లకు సర్వీస్ చార్జీలు చెల్లించాలని రైతులపై ఒత్తిడి తెస్తున్నారు. అదేవిధంగా ఇంటి కరెంటు బిల్లులు కూడా వసూలు చేస్తున్నారు, రోజంతా కరెంటు నిలిపేస్తుండడంతో పంటలు ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు. రైతులకు ముం దస్తు నోటీసులు ఇచ్చి సర్వీస్ ఛార్జీలు వసూలు చేయాలి, మధ్యలో కరెంట్ కట్ చేయడం సరైంది కాదని రైతులంటున్నారు. పంట పండి చేతికి డబ్బు వచ్చాక కట్టే అవకాశం కల్పించాలని కొందరు రైతుల కోరుతున్నారు. ఇయర్ ఎండింగ్ కావ డంతో రైతులపై కొంత ఒత్తిడి తెస్తే ముందుకు వచ్చి బిల్లులు చెల్లిస్తారని ట్రాన్స్కో అధికారుల అభిప్రాయం, సర్కారేమో ఉచిత కరెంటు అంటది. ఆఫీసర్లు సర్వీస్ ఛార్జీలు అంటారు, ట్రాన్స్ ఫార్మర్లకు కరెంట్ కట్ చేసి రైతుల పంటలను ఎండబెడుతున్నారు

# ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య



*దేవరకొండ, నవంబర్ 26, ప్రభాతవార్త:* కుటుంబ కలహాలతో మహిళ మృతి చెందిన సంఘటన దేవరకొండ పట్టణం బంజారా భవన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామానికి చెందిన జర్పుల లక్ష్మీపతి , భార్య జర్పుల సరిత (30) ఒక కుమార్తె , కుమారుడుతో కలిసి దేవరకొండ పట్టణం బంజారా భవన్ పరిధిలో నివసిస్తున్నారు. లక్ష్మీపతి నాగర్ కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. శనివారం లక్ష్మీపతి భార్య పిల్లలతో కలిసి ఇంటి దగ్గరే ఉన్నాడు. కాగా కుటుంబ కలహాలతో భర్త పిల్లలు ఇంటి బయట ఉండగానే ఇంట్లోకి వెళ్లి ఫ్యాన్ కు ఉరి వేసుకొని సరిత ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని సీఐ శ్రీనివాస్ వెల్లడించారు

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## శ్రీ బొడ్రాయి శాంతి హోమ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



*మోతె,నవంబర్ 26, ప్రభాతవార్త:* దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని కోదాడ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మోతె మండలం రాంపురం తండా గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన బొడ్రాయి శాంతి హోమ మహోత్స వంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు. యజ్ఞలు లోక కళ్యాణ కోసమే చేస్తారని, యజ్ఞ ఫలితం గ్రామ ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం మోతే మండల కేంద్రంలోని రైతు వేదికలో 102 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం మండల పరిధి లోని కూడలి గ్రామంలో ఎంపిసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నరసింహా రావు, యూత్ అధ్యక్షులు పాషా, యూత్ ఉపాధ్యక్షులు సతీష్ యాదవ్ ,టిఆర్ఎస్ మిక్కిలి నెని సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు వాసంశెట్టి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తమరావు, కోటేష్,, వీరస్వామి, ఎంపీటీసీలు సంద్ర మధు, కవిత మహేందర్ , సొసైటీ వైస్ చైర్మన్ పల్సు మాల్సూర్, జిల్లాపల్లి మూత్తయ్య, కండక్టర్ వెంకన్న, కొండా వెంకన్న, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, చంటి, వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, దేవయ్య, ఎలమంచి,



దేవేందర్, రాంబాబు, సాధ్య,సతీషు, రామకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌లో కాంగ్రెస్ కౌన్సిలర్ల చేరిక

*యాదగిరిగుట్ట ,నవంబర్ 26, ప్రభాతవార్త:*



యాదాద్రి బువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కి చెందిన చెందిన నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు శనివారం మంత్రి, కేటీఆర్ సమక్షంలో చేరారు.ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో ఉండి భంగపడ్డ గుండ్లపల్లి వాణి భారత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ లో ఈ చేరికలు జరిగాయి.దీంతోయాదగిరిగుట్టలో కాంగ్రెస్ కు షాక్ తగిలింది. కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్, కాంగ్రెస్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, గౌలికార్ అరుణ, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుడుగు శ్రీనివాస్ రెడ్డి లు ఉన్నారు .ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,డిసిసి బీ చైర్మన్ గొంగిడి మహేంద్రరెడ్డి, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య ఇతర నాయకులు ఉన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

*మోతే, నవంబర్ 26, ప్రభాతవార్త:* రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల వల్లే పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాంపురం తండాలో ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి సిసి రోడ్లను ప్రారంభించారు. కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తా అని నెలలు గడుస్తున్న నేటికీ జీవో విడుదల చేయలేదని దళిత బంధు గిరిజన బంధు అందరికీ ఇచ్చేవరకు పోరాటం చేయాలని ఉత్తం పిలుపునిచ్చారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చారని నేటికీ అమలు చేయలేదన్నారు. రెండు పడకల గదుల ఇల్లు ఇప్పటికీ పంపిణీ చేయలేదన్నారు. గ్రామంలో ఎంపీ లాండ్స్ కింద పది లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ గద్దపై జెండాను ఎగురవేశారు. నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, సర్పంచ్ నాగు



నాయక్, మాజీ ఎంపీపీ అరే లింగారెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి జడ్పిటిసి మాతృనాయక్ భాస్కర్ మామిడి వెంకటేశ్వర్లు పులి ఈదయ్య సర్పంచులు వెంకటేశ్వరరావు ఎల్లయ్య సామా చిన్న వెంకటరెడ్డి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తడి, పొడి పద్ధతిలో వరి సాగు చేయాలి

*ఆత్మకూర్ ఎస్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



రైతులు తడి, పొడి పద్ధతిలో వరి పంట సాగు చేయాలని టిఆర్ఎస్ జిల్లా నాయకులు మరల చంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తడి, పొడి పద్ధతిలో వరి సాగుపై కోర్ కార్బన్ ఎక్సోల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నేతృత్వంలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగటం వల్ల వ్యవసాయంలో నీటి సమర్థ యాజమాన్య పరి స్థితులను పాటించడం ఎంతో అవసరమన్నారు. తడి పొడి విధానం వలన మిథేన్ అనబడే కాలుష్యం విడుదల కాకుండా ఉంటుందని రైతులకు తడి, పొడి పద్ధతిలో వరి పంట సాగు చేయడానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తడి, పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వలన వరి పంట వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెంది బలమైన గాలులకు కింద పడిపోకుండా ఉంటుందని, దిగుబడి కూడా అధికంగా వస్తుందని అన్నారు. నీటి వినియోగ 17 నుండి 30 వరకు తగ్గుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తంగెళ్ళ వీరారెడ్డి, ఎంపీటీసీ మిర్యాల వెంకట్ రెడ్డి, కోర్ కార్బోనేక్స్ సొల్యూషన్ అధికారులు ఎండి గౌస్మియా, ఎండి జిర్షనాలి, చిలుముల రాంరెడ్డి, తంగెల్ల వీరారెడ్డి మండల కోఆర్డినేటర్ మూల యల్లయ్య, ప్రేమ్ సుందర్, శేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రాజపేటలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

*రాజపేట,నవంబర్ 26, ప్రభాతవార్త:* భారత రాజ్యాంగాన్ని రచించి 73 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శనివారం రాజపేటలో భారత రాజ్యాంగ దినోత్స వ కార్యక్రమం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం గూర్చి పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ వల్లే ప్రపంచ దేశాలలో భారతదేశం ప్రత్యేక గుర్తింపు స్థానాన్ని పొందింది అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చింతల దేవదాస్ ఉపా ధ్యక్షులు మల్యాల భరత్, మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ , బీజేపీ



యాదాద్రి బువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు కాయితీ బల్ రెడ్డి, భూక్యా శ్రీను నాయక్, చింతల సాయికుమార్, దేవి ప్రశాంత్, శ్రీ రాముల ప్రశాంత్, గౌడ నాగరాజు , గొల్లపల్లి రాజు , పీర్లపల్లి భాను, కూతురు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

*నల్లగొండ టౌన్, నవంబర్ 26 (ప్రభాతవార్త)*

జిల్లాలోని పెండింగ్ పనులను అధికారులు సత్వరమే పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పరిషత్ 1, 2, 3, 4, 5, 6, 7వ స్థాయి సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆవశ్యకతను వివరించారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లాలో పోడు భూములను సాగు చేస్తున్న రైతులకే ఆ భూములు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పోడు భూములను సాగు చేస్తున్న రైతులపై అటవీశాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పంచాయితీరాజ్ ఇంజనీర్ మాట్లాడుతూ జిల్లాలో సిఎం కెసిఆర్ సూచన మేరకు పంచాయితీరాజ్ రోడ్లు అన్నీ ప్యాచ్‌వర్క్‌లు,



బిటి రోడ్డులు రెన్యువల్ చేస్తామని తెలిపారు. దీనిపై ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల ఆమోదం లేకుండా ఎలా ప్రతిపాదనలు పంపిస్తారని పంచాయితీరాజ్ ఉద్యోగుల తీరుపై మండి పడ్డారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో అనేక ప్రాంతాల్లో అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై జిల్లా అధికారులు దృష్టిసారించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ, ఆయా మండలాల జడ్పీటీసీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహాసభలకు తరలి రావాలి -టీడబ్ల్యూజేఎఫ్

*ఆలేరు టౌన్, నవంబర్ 26, (ప్రభాతవార్త):*

హైదరాబాద్ ఆర్టీసీ కళా నిలయంలో 27న జరుగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పేర బోయిన నర్సింహులు ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్ లు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక రహదారి బాంగ్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. జర్నలిస్టుల హక్కుల కొరకు వారి సమస్యల సాధన కొరకు టీడబ్ల్యూజేఎఫ్ అనునిత్యం పోరాడుతుందని అన్నారు. నిత్యం విలేకరుల పై జరుగుతున్న దాడులు ఆకృత్యాల పై వాటి నివారణ కోరకు ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కు రానున్న కాలంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సభలకు జిల్లా వ్యాపితంగా గల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.రేపు ఉదయం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన



కేంద్రం నుండి భారీ ప్రదర్శన గా వెళ్లి ఆర్టీసీ కళా వేదిక లో సభ జరగనున్నట్లు తెలిపారు.ఈ సభల ప్రారంభ కు ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారని తెలంగాణ వ్యాపితంగా వివిధ జిల్లాల నుండి ఎంపిక చేయబడిన ప్రతినిధులు హాజరువుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోరిగాడి మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి దాసి శంకర్, కమిటీ సభ్యులు ఎలుగల కుమారస్వామి, కుక్కల సిద్దులు , బి రవికుమార్, గంగదారి శ్రవణ్,ఎల్లంల వెంకటేష్ యాదవ్, వంగరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెను సక్రమంగా పాటించాలి

*నిడమనూరు, నవంబర్ 26 (ప్రభాతవార్త)*



మండలంలోని మోడల్ స్కూల్ బాలికల వసతి గృహన్ని, కెజిబివి పాఠశాలను శనివారం ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ సంపూర్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, వంటకు వినియోగించే కూరగాయలు తాజాగా ఉండాలని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ప్రతి నెల రెండవ శనివారం మాత్రమే సందర్శించడానికి అవకాశం ఇవ్వాలని సూచించారు. అనుమతి లేకుండా బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో హాస్టల్‌లోకి అనుమతించరాదన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి లావూరి బాలు, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, భిక్షం, రమేష్, వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

# కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్దం కావాలి

*కనగల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)*



లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్య ఉద్యమాలకు సిద్దం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సిఐటియు 7వ మండల మహసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను కాలరాస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజిస్తూ కార్మికవర్గాన్ని తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుందన్నారు. లాభాల బాటలో ఉన్న పలు ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గ సంక్షేమం కోసం సిఐటియు నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులంతా సమిష్టిగా ఉండి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నిడమనూరు, నవంబర్ 26 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ఇండ్ల కోటయ్యగూడెంలో సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుబంధు సమితి మండల చైర్మన్ అంకతి వెంకటరమణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ది చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకతి నర్మద, ఆర్ఐ శశి, వార్డు సభ్యులు నార్ల రామకృష్ణ, సిసి యాదయ్య, స్వాతి, ఇండ్ల సత్యం, లింగారెడ్డి, సక్కమ్మ, ఇండ్ల నర్సింహ, ఇండ్ల జానకిరాములు, రాము, అంకతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదును పరిశీలించిన ఆర్డీవో

*కనగల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)*



మండలంలోని ధర్వేశిపురం, పర్వతగిరి, తిమ్మన్నగూడెం, కనగల్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన నూతన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నల్లగొండ ఆర్డీవో జయచంద్రారెడ్డి పరిశీలించారు. నూతన ఓటర్ నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే విధంగా డిసెంబర్ 3,4 తేదీలలో ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు ఉన్నారు.

# అవార్డు గ్రహీతలకు జనయేత్రి ఆధ్వర్యంలో సన్మానం

*కనగల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)*



దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 2022 పురస్కారాలు అందుకున్న భిక్షాల మహేష్(సమాజసేవ), కారింగు జానయ్య (గిన్నిస్‌బుక్ రికార్డర్), పోలోజు నర్సింహచారి(సామాజిక సేవ), గీతా విద్యామందిర్ చండూరులకు జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మహ్మద్ మునీర్ అహ్మద్ షరీఫ్ శనివారం జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జాజాల కృష్ణ, కంబాల శివలీల, పోగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణపై సైకిల్ యాత్ర

*చండూరు రూరల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)*

కాలుష్యం బారి నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత దేశ పౌరులదని ఇండియన్ ఎన్విరాన్‌మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ అన్నారు. కాలుష్య నివారణపై చైతన్య సైకిల్ యాత్ర శనివారం మునుగోడు మండలం కొంపెల్లి నుండి ప్రారంభమై అన్ని గ్రామాల మీదుగా చండూరుకు చేరుకుంది. ఈ యాత్రను రవీందర్ మాతృమూర్తి ఎల్లమ్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇరిగి విజేందర్, దోకూరి వేణుగోపాల్‌రెడ్డి, బోయపర్తి సురేందర్, సునీల్ పుట్టపాక, నెల్లికంటి యాదయ్య, వీరమళ్ల గోపాల్, జీడిమెట్ల సైదులు, మోగుదాల రాజు, ఆనగంటి కృష్ణ, కంచర్ల అంజయ్య, పరమేష్, గజ్జల బలరాజ్, చంద్రయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యే టిక్కెట్ నాకే ఇవ్వాలి: మందుల సామేలు

*శాలిగౌరారం, నవంబర్ 26 (ప్రభాతవార్త)*



తుంగతుర్తి ఎమ్మెల్యే టిక్కెట్ తనకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రారంభం నుండి సిఎం కెసిఆర్ వెంటే నడిచానని, టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం తెలంగాణ వాదం భావవ్యక్తీకరణ కోసం అనేక పోరాటాలు నిర్వహించానన్నారు. 2013 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోనే తుంగతుర్తి నియోజకవర్గంలో 40 మంది సర్పంచ్‌లను గెలిపించానన్నారు. టిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా ఇంచార్జిగా, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాష్ట్రంలో 45 నియోజకవర్గాలకు పార్టీ ఇంచార్జిగా పనిచేశానన్నారు. తన హయాంలోనే ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఉద్యమ నాయకుడిగా రెండుసార్లు నియోజకవర్గానికి తీసుకువచ్చానన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు తననే ఎమ్మెల్యేగా కోరుకుంటున్నారని, రాబోవు ఎన్నికల్లో తనకే తుంగతుర్తి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని సిఎం కెసిఆర్‌కు, మంత్రి కెటిఆర్‌కు, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.

## మత్స్యకారులకు చేయూత

*ఆత్మకూర్ ఎస్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని మత్స్యకారులకు చేయూతనిస్తూ, ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తున్నారని సర్పంచ్ ఇందుర్తి ఎల్లయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో మత్స్య శాఖ అధికారులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలి మాట్లాడారు. మత్స్యకారులు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, ఉపేందర్, ఫిషర్మెన్ మల్లికార్జున్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, గోపగాని రఘు, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ భద్రాచరి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు చెక్కల వీరభద్రం, నాగరాజు, శ్రీను, బ్రహ్మం పాల్గొన్నారు.

## దూడల వెంకటేష్‌కు జాతీయ అవార్డు

*ఆలేరు టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రం నికి చెందిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఎన్సిసి లోనే అత్యుత్తమ మైన జాతీయ అవార్డు డీజీ కమాండేషన్ కార్డ్, 2022-23 సంవత్స రానికి గాను ఎంపి కయ్యారు తెలిపారు. ఈ సందర్బంగా వారు. అవార్డుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి ఎంపికైన వారు ఒక్కరే ఉండడం.. ఆ ఒక్కరు 10వ తెలంగాణ బెటాలియన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలేరుకు చెందిన ఎన్సిసి అధికారి కావడం గమనార్హం. ఈ అవార్డును 75వ ఎన్సిసి డే (రైజింగ్ డే) సందర్భంగా ప్రకటించడం విశేషం. ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం బెస్ట్ ఎన్సిసి ఆఫీసర్ గా ఎంపిక అవుతున్నారు. ఇది వరుసగా ఐదవది. అవార్డుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చొరవాణి ద్వారా అభినందనలు తెలిపారని అన్నారు.

## ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

*ఆలేరు టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో, మండలనీ లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హకు కోసం నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రామ కృష్ణ తెలిపారు. అనంతరం బూత్ లెవెల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ. నవంబర్ 26, 27, డిసెంబర్ 3, 4 తేదీలలో నూతన ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1వ తేదీల్లో ఓటు 3 నమోదు చేసుకోవచ్చాన్నారు. 17 సంవత్సరాలు నిండిన వారు కూడా ఓటు హక్కుకు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. వివరాలకు 1950 టోలీ నెంబర్ను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇద్రిస్,రెవిన్యూ సిబ్బంది అసిఫ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

*ఆలేరు టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో శనివారం రోజున అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ అశోక్ మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ నీల వెంకట స్వామి పట్టణ అధ్యక్షుడు ఎజాజ్ మండల పార్టీ అధ్యక్షులు, వెంకట్ రాజు మాజీ ఎంపిటిసి జైనుద్దీన్, పట్టణ అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు దీప, లత, స్వప్న, రజిత, మహేశ్వరి నాగమణి లలిత లోకేష్ అంజయ్య శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్యమత ప్రచారంపై యాదగిరిగుట్టలో రాస్తారోకో, నిరసన

*యాదగిరిగుట్ట ,నవంబర్ 26 ప్రభాతవార్త*



యాదాద్రి పట్టణంలో జరుగుతున్న అన్యమత ప్రచారం మరియు అక్రమ చర్చి నిర్మల విషయమై శనివారం సుమారు ఆరు గంటల ప్రాంతంలో స్థానిక బీసీ కాలనీలో యాదగిరిగుట్టలో జరుగుతున్న అన్యమత ప్రచారం విషయమై స్థానిక పోలీసు అధికారులకు విన్నవించడం జరిగింది. ఈ యాదాద్రి ఆలయ పరిధిలో జీవో నెంబర్ 747 746 ప్రకారం అన్య మత ప్రచారం నిషేధం గురించి ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఇలాంటి అన్య మత ప్రచారం పేరుతో స్థానిక ప్రజలు ఇబ్బందు పెడుతూ వారిని మనోవేదన గురి చేస్తున్న విషయాన్ని స్థానిక అధికారులు వివరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించడం జరిగింది. పుణ్యక్షేత్రమైన తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్మాణం చేపట్టిన యాదాద్రిలో ఎలాంటి అన్యమత ప్రచారం జరగకూడదని వారు కూడా అధి కారులకు సూచించారు సియం గారు చెప్పిన సూచనలు తుంగలో తొక్కే విధంగా విచ్చలవిడిగా వారి వారి ప్రార్థన మందిరాలు నెల కొలపుతున్నారు కొన్ని కొన్ని కాలనీల వారిగా కాయ కష్టం చేసుకుని బ్రతికే పేద ప్రజల్ని మాయ మాటలు చెప్పి వారిని బలవంతంగా మతం మారుస్తూన్నారు ఈ విషయమై మేము పోలీసుల దృష్టికి విన్నవించగా అక్రమంగా మాపైనే ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగింది ఇదే విషయమే ఈరోజు అనగా 26 11 22వ తేదీన వీహెచ్పీ మరియు బజరంగల్ ఆధ్వర్యంలో సీఎం గారు చెప్పిన విధంగా యాదాద్రి పరిధిలోని ఎటువంటి అన్య మత ప్రచారం జరిగినా వారి పైన చట్టపైన చర్యలు తీసుకోవాలని అలాగే స్థానిక యాదాద్రి పట్టణం అనుమతి లేని అన్యమత ప్రార్థన మందిరాలు నిర్మాణాలను తొలగించాలని, యాదాద్రి ఆలయ పవిత్రతకు భంగం కలిగించే వారి పైన చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కొండపైన కొలువైనటువంటి లక్ష్మి నరసింహ స్వామి వారి పైన అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి పైన అవగాహన అటువంటి అధికారులని మాత్రమే ఇక్కడ నియమించిచాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కన్వీనర్స్ శివరాం హెచ్చరించారు.

# పోస్టల్ ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి

*న్పహాడ్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



నూతనంగా రూ.399తో పోస్టపిసుల్లో ప్రవేశ పెట్టిన రూ.10 లక్షల ప్రమాద బీమా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి.సందీప్ కోరారు శుక్రవారం మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసి మాట్లాడారు ఈ ప్రమాద బీమా రోడ్డు ప్రమాదాలే కాకుండా పాముకాటు, విద్యుత్ షాక్ తో చనిపోయిన వారికి కూడా ఈ స్కీము వర్తిస్తుందని ఖాదారారుడు మరణిస్తే రూ.10 లక్షలు, శాశ్వత అంగవైకల్యానికి రూ.10 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ.10 లక్షలు, వైద్య ఖర్చుల కింద రూ.60 వేలు, విద్యా ప్రయోజనాల కింద రూ.లక్ష, ఆసుపత్రిలో రోజూవారి నగదు కింద 10 రోజుల వరకు రోజుకు రూ.వెయ్యి చొప్పున చెల్లిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతాదారులకు ఈ పథకం అందుబాటులో ఉంటుందని చికిత్స సమయంలో ఐపిడీ ఖర్చుల కోసం రూ. 60 వేలు, ప్రమాదవశాత్తు గాయం అయితే ఓపిడి కోసం రూ. 30 వేలు ఇస్తారని ఖాతాదారుడు ప్రమాదంలో మరణిస్తే అంత్యక్రియల కోసం ఆధారపడిన వారికి రూ. 5,000 సహాయం, పిల్లల చదువు కోసం రూ. 1 లక్ష పరిహారం అందిస్తుందని తెలియ పరిచారు ఈ స్కీం కి ఖాతా దారుడి వయస్సు 18 నుంచి 65 ఏళ్ల మధ్య ఉండాలని వివరాలకు స్థానిక పోస్ట్ ఆఫీసును సంప్రదించలరని తెలి పారు ఈ కార్య క్రమంలో పాల్గొన్న బిపిఎం స్వాతి రెడ్డి, ఎంపిటిసి జూలకంటి వెంకట రెడ్డి, ఉప సర్పంచ్ బిజీగ గోపయ్య, మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది షేక్ మల్సూర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు గ్రామ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*ఆత్మకూరు ఎస్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ రైతుల పక్షాన నిలబడ్డ తెలంగాణ రైతు సంఘం రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అవిరే అప్పయ్య కోరారు. శనివారం మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు . ఈనెల 27, 28, 29 తేదీల్లో నల్గొండ జిల్లాలో జరిగే రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక విధానాలను సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద ఇచ్చే ఆరువేల రూపాయలను 18వేల రూపాయలుగా పెంచాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో డాక్టర్ స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. 27వ తారీఖున ఉదయం నల్గొండలో జరిగే భారీ బహిరంగ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపూర్ గ్రామ ఉపసర్పంచ్ అవిరె పద్మ, నవిల వెంకటయ్య, కుంభనీ ముత్తయ్య, అవిరే నర్సయ్య, కుంబం మత్తయ్య, బత్తిని మల్లయ్య, డివైఎఫ్ఐ నాయకులు నూకల ప్రసాద్ రెడ్డి ,సాన బోయిన ఉపేందర్ ,ఎరుకల నాగరాజు, అవిరె వేణు, వరికుప్పల మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్ రవికుమార్

*రాజాపేట, నవంబర్ 26 ప్రభాతవార్త*



ఓటరు జాబితా సవరణ కొత్త ఓటర్ల నమోదు స్పెషల్ సమ్మరీ రివిజన్-2023 కార్యక్రమంలో భాగంగా శనివారం రాజపేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ను తహశీల్దార్ రవికుమార్ బృందంతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జాల, రఘునాథపురం, పాముకుంట పలు గ్రామాలను సందర్శించి పలు సూచనలు అందజేశారు .2023 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి, యువతి యువకులకు ఓటర్ నమోదు చేపట్టాలని తెలిపారు. ఆయా గ్రామాలలో ఉండే బూతుల వారిగా ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ సహాయకులు వెంకట్ రెడ్డి, జూనియర్ సహాయకులు రమేష్ ,ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ఉన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం నిరుపేదలకు వరం

*తిరుమలగిరి సాగర్, ప్రభాతవార్త:*

కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలు నిరుపేదలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున 20 లక్షల 2 వేల 320 రూపాయల చెకు ్కలను హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. పేదింటి తల్లిదండ్రులకు తన బిడ్డలకు పెండ్లికి అగచాట్లు పడకూడదన్న సంకల్పం నుంచి స్వరాష్ట్రంలో పురుడు పోసుకున్న అపూర్వ పథకం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, సీనియర్ నాయకులు బాబురావునాయక్, సాంబశివారెడ్డి, ఎంపీటీసీ భార్గవి శ్రీనివాసరెడ్డి, సుజాత, పాండునాయక్, స్వాతి, కాశయ్య, సర్పంచ్‌లు రమణ, ముత్తయ్య, జగ్గీ, జోగానాయక్, మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మఎస్‌కె. నయింపాషా, రూప్లానాయక్, గాసిరాంనాయక్ తదితరులు ఉన్నారు.

## బైపాస్ రోడ్లకు మహర్దశ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ నిధుల నుండి రూ.5 కోట్లు మంజూరు కావడంతో నేరేడుచర్లలోని బైపాస్ రోడ్లకు మహర్ధశ చేకూరనుంది. ఇప్పటి వరకు నేరేడుచర్లలో ఉన్న బైపాస్ రోడ్లు గుంతలమయంతో ఉండి భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితిలో ఉండటంతో వాహన చోదకులు వెళ్లలేకపోతున్నారు. ఈ బైపాస్‌రోడ్లు అస్తవ్యస్థంగా ఉండటంతో గరిడేపల్లి, పాలకీడు మండలాల నుండి వచ్చే ప్రయాణీకులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే నేరేడుచర్ల పట్టణం



నుండి వెళ్లాల్సి రావడంతో ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందుల పాలవుతున్నారు. రూ.5 కోట్లు నిధులు మంజూరు కావడంతో మిర్యాలగూడ రోడ్డు నుండి జాన్‌పాడ్ రోడ్డు వరకు గల బైపాస్ రోడ్డుకు సిసి రోడ్డు, విద్యుత్ లైన్ల నిర్మాణం కోసం రూ.1.39కోట్లు, జాన్‌పాడ్ రోడ్డు నుండి హుజూర్‌నగర్ రోడ్డు బైపాస్ రోడ్డుకు సిసి రోడ్డుతో పాటు, విద్యుత్ లైట్ల ఏర్పాటుకు రూ.2.79 కోట్లు, జాన్‌పాడ్ రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, శివాలయం రోడ్డు వరకు సిసి రోడ్ల నిర్మాణానికి రూ.52 లక్షలు, గ్రంధాలయం నూతన భవన నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించినట్లు మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పనులకు దాదాపు టెండర్లు కూడా పూర్తి కావచ్చినట్లు, ఒక నెలలో పనులు ప్రారంభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ బైపాస్ రోడ్ల నిర్మాణం పూర్తయితే ఇతర ప్రాంతాల నుండి వచ్చే భారీ వాహనాలు ఈ రహదారుల గుండా వెళ్లే అవకాశం ఉన్నందున పట్టణంలో ట్రాఫిక్ సమస్య తొలగిపోనుంది.

## పోస్టల్ పథకాలను ప్రజలలో ప్రచారం చేయాలి



*నేరేడుచర్లరూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త*

పోస్టల్ డిపార్ట్‌మెంట్ అమలు చేస్తున్న వివిధ పథకాలను గ్రామీణ పోస్టల్ ఉద్యోగులు ప్రజలలో ప్రచారం చేయాలని హుజూర్‌నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్ అనా ్నరు. శనివారం మేడారం గ్రామంలో పోస్టల్ కార్యాలయాన్ని అకస్మి ్మకంగా తనిఖీ చేసి మాట్లాడుతూ పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన రూ.399లకే రూ.10 లక్షల ప్రమాద బీమా 65 సంవత్సరాలలోపు వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ సుంకరబోయిన స్వాతి, మధుకుమార్, బిపిఎంలు రాంబాబు, కవి, శ్రీలేఖ, పుల్లయ్య, రామనర్సు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



*నేరేడుచర్లరూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల ఉన్నత పాఠశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి రాజా ్యంగపీఠికను ప్రతిజ్ఞ చేశారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన సుప్రియ రెడీమెడ్, గణేష్ రెడీమెడ్ దుకాణాల నిర్వాహకులు సతీష్, గణేష్‌లు పాఠశాల విద్యార్థులకు దుస్తులను విద్యార్థులకు అందించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట మాధవి, అంగన్‌వాడీ టీచర్లు ఎలిజబెత్, చంద్రకళ, శ్రీదేవి, శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును పరిశీలించిన తహసిల్దార్

*తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని తహసిల్దార్ రమణారెడ్డి శనివారం పరిశీలించారు. ప్రత్యే ్యక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని యువత వినియోగించుకోవాలని చెప్పారు. 1 జనవరి 2023 వరకు 18 సంవత్సరాలు పూర్తయ్యే ్య వారు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ ప్రసాద్, నాగయ్య, అంగన్‌వాడీ టీచర్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



*నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలో ఎసీ ్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వాని ్ని అందిస్తూ రూపొందించబడిన ఘనమైన రాజ్యాంగం భారత రాజ్యాంగమని ప్రశంసించారు. కుల, మత, వర్గ ప్రాంతీయ భేదాలు లేకుండా వ ్యక్తి స్వేచ్ఛగా బ్రతికే అవకాశాన్ని భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అధ ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ కో ఆర్డినేటర్ అమరవరపు అబ్రహాం, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాళ ధనుంజయనాయుడు, జిలకర రామస్వామి, జంగిలి వెంకటేశ్వర్లు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు, పాలకూరి బాబు, బహుజన సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కర్రి సతీష్‌రెడ్డి, టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ ్య, షేక్ ఇంతియాజ్, చిలకరాజు శ్రీను, రామకృష్ణ, రావుల సత్యం, గుండ్ర శ్రీనివాసరెడ్డి, రవినాయక్, ఊదర వెంకన్న, అయిల నాగేశ్వరరావు, త్రిపురంసుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ గోడ పత్రిక ఆవిష్కరణ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల యునైటెడ్ పాస్టర్ ్స అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12 నుండి నిర్వహించే గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ గోడ పత్రికను శనివారం హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార ్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాపోలు ఫిలిప్, గౌరవాధ్యక్షులు సతానియేల్, ప్రధాన కార్యదర్శి పల్లె శా ్యమ్ డేవిడ్, పెద్దపంగ ప్రతాప్, మచ్చ గిద్వాన్,

## రూ.13 లక్షలతో బస్తీ దవాఖానాకు ప్రతిపాదనలు



*నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత ్వం పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్న బస్తీ దవాఖానాలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో బస్తీ దవాఖానాకు రూ.13 లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలో గతంలో రామాపురం గ్రామ పంచాయితీ కార్యాలయం నిర్వహించిన భవనంలో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయనున్నారు. త్వరలో ఈ దవాఖానాను ప్రారంభించి సరిపోను సిబ ్బందిని నియమించనున్నారు. ఇప్పటి వరకు ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా నేరేడుచర్ల పట్టణంతోపాటు పాలకీడు మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తునా ్నరు. బస్తీ దవాఖానా ఏర్పాటుతో పట్టణ ప్రజలకు మరింత అందుబాటులోకి వైద్యసేవలు అందనున్నాయి.

## 30 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు చివరి అవకాశం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ఈ నెల 30 వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వీకరించనున్నట్లు పాఠశాల కో ఆర్డినేటర్ ఎల్.శ్రీనివాసరావు, సహాయ కో ఆర్డినేటర్ నాగండ్ల నర్సింహారావు తెలిపారు. 10వ తరగతిలోపు చదువు మధ్యలో మానేసిన వారు రికార్డ్ షీట్, ఆధార్‌కార్డ్, పాస్ ఫొటోలతో అడ్మిషన్లు పొందవచ్చని, ఇంటర్ అడ్మిషన్ పొందే వారు 10వ తరగతి మెమో, టిసి, ఆధార్‌కార్డు, పోటోలతో అడ్మిషన్ పొందాలని సూచించారు. ఓపెన్ అడి ్మషన్లకు చివరి అవకాశం అని ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

## ఏఐటియుసి రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి




*నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

ఈ నెల 27, 28, 29 తేదీలలో యాదగిరిగుట్టలో జరగనున్న ఏఐటియుసి మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డిలు కోరారు. శనివారం సిపిఐ కారా ్యలయంప్రజా భవన్‌లో మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు. 27వ తేది మధ్యాహ్నం 3 గంటలకు యాదగిరిగుట్టలోని పాత హైస్కూల్ గ్రౌండ్‌లో వేలాదిమంది కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. 28, 29 తేదీలలో జరిగే రాష్ట్ర ప్రతినిధుల మహాసభకు ఏఐటియుసి జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ అమర్‌జిత్‌కౌర్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ పాల్గొంటారని వివరించారు.

నేరేడుచర్ల ప్రాంతం నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజుశ్రీను, మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ప్రధాన కార్యదర్శి అయిల నాగేశ్వరరావు, రవినాయక్, పర్సనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులు మీ సేవలో ఇవ్వాలి

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త*

ధరణికి సంబంధించిన దరఖాస్తులు మీసేవలో అందించాలని నేరేడుచర్ల మండల తహసిల్దార్ సరిత అన్నారు. ప్రైవేట్ ఆన్‌లైన్ కేంద్రాలలో దరఖాస్తు చేస్తే ఏమైనా తప్పులు ఉంటే రైతులు ఇబ్బందులు పడాల్సివస్తుందని, మీసేవా కేంద్రాలలోనే దరఖాస్తు చేసి సమస్యను పరిష్కరించుకోవాలనా ్నరు.

# ధర్మారెడ్డి పిలాయిపల్లి కాల్వలను పూర్తిచేయడంలో ప్రభుత్వం విఫలమైంది

**రామన్నపేట, నవంబరు26 ప్రభాతవార్త**

ధర్మారెడ్డి పిలాయిపల్లి కాల్వలను పూర్తిచేయడంలో ప్రభుత్వం విఫలమైంది అని, నకిరేకల్ నియోజకవర్గంలో దళితబందు పథకాన్ని ఆశచూపి టిఆర్ఎస్‌లో చేర్చుకోవడం దారుణమని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆరోపించారు. శనివారం స్థానిక మండల కేంద్రంలోని ధర్మారెడ్డి కాలువను పరిశీలించిన అనంతరం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే నేడు దళితబందు పథకాన్ని అడ్డుపెట్టుకొని పార్టీలో భారిగా చేరికలు జరుగుతున్నాయని ప్రకటన చేయడం విడ్డురంగా ఉందని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు దళితబందు ఎంపికలో ఎమ్మెల్యే జోక్యం లేకుండా అదికారులు నిరుపేద దళితుల ఎంపిక చేపట్టి అర్హులైన దళితులకు ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరా మ్రెడ్డి, పిలాయిపల్లి కాల్వల పూర్తి ఎమ్మెల్యే నిర్లక్ష్యం మూలంగానే వెనుకడుగు పడ్డాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి హరీష్‌రావులు వచ్చిన ఫలితం శూన్యం అని అన్నారు. రైతు వ్యతిరేఖ కుట్రలు చేయడం బిజేపి టిఆర్ఎస్‌కు తగదని అన్నారు. రైతాంగానికి ఏకకాలంలో రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. నేడు రైతుల రుణ మాఫి పట్ల వివక్షత చూపడం టిఆర్ఎస్ ప్రబుత్వానికి తగదని విమర్శించారు. సత్వరమే నిధులు కేటాయించి ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వల పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ సు ఒకరబోయిన నరసింహ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పోకల దేవదాసు, పట్టణ అద్యక్షులు ఎండి జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహనుమాన్ గాయత్రి మహాయజ్ఞం



**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త**

శ్రీభక్తాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం శ్రీహనుమాన్‌గాయత్రి మహాయజ్ఞం 16వ వార్షికోత్సవాన్ని దేవాలయ కమిటి సభ్యులు, అర్చకులు, గురుస్వాముల అధ్వర్యంలో శనివారం అఖండ దీపారాధన, గణపతి పూజ, కలశ్మ మహోత్సవం, ఊరేగింపు, హోమ కార్యక్రమాలను కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. అనంతరం గాయత్రి యజ్ఞ మహోత్సవాన్ని గురుస్వాములచే నిర్వహించగా అంజనేయస్వాములు, భక్తులు యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం గురుస్వాములు హనుమాన్‌శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రూపావత్ దస్తు గురుస్వామి, రాయపోలు మురళిశర్మగురుస్వామి, ప్రధానకార్యదర్శి పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, జయరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు తీసుకున్న అనంతరం మహా అన్నదాన ప్రసాదకార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ట్రైకార్ చైర్మన్ రామచందర్‌నాయక్, డిసిసి అధ్యక్షులు శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, చిట్టిబాబునాయక్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పోడుభూముల సర్వే

**త్రిపురారం, నవంబర్ 26 ప్రభాతవార్త**



గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సర్వే క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా పోడుభూముల అనుభవదారులను గుర్తించినట్లు ఎంపిపి అనుముల పాండమ్మ తెలిపారు. పోడుభూముల సర్వేలో భాగంగా మండలంలోని మాటూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ లలిత అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో అమె మాట్లాడారు. అనంతరం ఎంపిడిఓ అలివేలుమంగమ్మ మాట్లాడుతూ గ్రామంలో 31 దరఖాస్తులపై విచారణ చేసి గ్రామసభలో అమోదం పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రవి, మాజీ వైస్‌ఎంపిపి సైదానాయక్, పంచాయతీకార్యదర్శి గంటెకంపు అవినాష్, నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మికునికి చెక్కు అందజేత



**తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త**

మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన గీత కార్మికుడు మేకపోతుల శ్రీనివాస్‌గౌడ్ ఈతచెట్టుపై నుండి కింద పడి గాయాలైన శ్రీను కుటుంబానికి రూ.15 వేల చెక్కును గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కోల యాదగిరి శనివారం అందజేశారు. ఇటీవల గీత వృత్తి చేసుకుంటూ ప్రమాదవశాత్తు ఈతచెట్టుపై నుండి కిందపడిన శ్రీను గాయలపాలయ్యాడని, గీత కార్మికునికి వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంగౌడ్ స్పందించి రూ.15 వేలు ఆర్థిక సహాయం మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల గీత కార్మిక సంఘం నాయకుడు పోల

## 27 నుంచి యుటిఎఫ్ జిల్లా మహాసభలు

**మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) 5వ జిల్లా మహాసభలు ఈనెల 27, 28న స్థానిక ఎస్అర్ ఫంక్షన్‌హాల్ నల్లగొండ వైజంక్షన్ మిర్యాలగూడ నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. టిఎస్‌యుటిఎఫ్ మిర్యాలగూడ డివిజన్ కార్యాలయం ఉదయం 9:30నిమిషాలకు ప్రారంభం అనంతరం ద్విచక్రవాహనాల ర్యాలీ ఎస్‌అర్‌ఫంక్షన్‌హాల్ రామచంద్రగూడెం, మీనాకళాశాల దగ్గర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జంగయ్య, చావ రవిలు హాజరవుతారన్నారు.

## అర్హులైన వారందరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**త్రిపురారం, నవంబర్ 26 ప్రభాతవార్త**

2023 జనవరి 1 నాటికి 18 ఏళ్లు, అపై వయస్సు కలిగిన వయోజనులందరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని నాయబ్ తహాశీల్దార్ గాదె సైదులు అన్నారు. ఈనెల 26,27న నిర్వహించే ఓటర్ నమోదు ప్రత్యేక శిబిరాల కార్యక్రమంలో స్థానిక బూత్‌స్థాయి అధికారులు ఓటరు జాబితాను చదివి నూతన ఓటర్ల నమోదు, మృతి చెందిన, వివాహితులైన ఓటర్లను సుమోటగా గ్రామసభలో తొలగించాలన్నారు. మండలంలోని 48 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంపై సంబంధిత బూత్‌స్థాయి అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బూత్‌స్థాయి అధికారులు రమావత్ స్వామి, ఉమలున్నారు.

## వచ్చేనెలలో వికలాంగుల హక్కుల జాతీయ మహాసభలు

**రామన్నపేట, నవంబరు26 ప్రభాతవార్త**

డిసెంబర్ 26,27 తేదీల్లో తెలంగాణలో జరిగే వికలాంగుల హక్కుల జాతీయవేదిక(ఎన్‌పిఆర్‌డి) 3వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ కాటెపల్లి సిద్ధమ్మ కోరారు. శనివారం స్థానిక గ్రామపంచాయతి ముందు గ్రామప్రజల ఎన్‌పిఆర్‌డి నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ వికలాంగుల హక్కులకోసం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న సంఘం జాతియ మహాసభలు పోరాట పురిటిగడ్డ తెలంగాణ రాష్ట్రంలో పోచంపల్లిలో జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పూస బాలమణి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజాఅలి, సింగిల్ విండో డైరెక్టర్ నాగు అంజయ్య, సిఐటియు నాయకులు కన్నెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాగం వల్లనే బడుగులకు న్యాయం

**తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త**

డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అనేక మంది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య అన్నారు. శనివారం .బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగం ద్వారానే అందరికి రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్ కందుకూరి సోమయ్య, జంబూద్వీప జనసమితి అధ్యక్షుడు పత్తేపురం యాద గిరి, ప్రభాకర్, రహమాన్ అలీ, అబ్బాస్, నలుగురి రమేష్, తలాసి ప్రవీణ్, సర్దార్ రాజ్‌కుమార్, లక్ష్మయ్య, కా సారి శ్యామ్‌యాదవ్, చాంద్‌పాష పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్దే కస్తూరి ఫౌండేషన్ ధ్యేయం

**తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నామని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ అన్నారు. శనివారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు రూ. 2 లక్షల 20 వేల వ్యయంతో పిల్లలకు కావలసిన వస్తువులు, టివి, ఆట వస్తువులు, ట్రాన్‌సిస్టమ్, మాక్ డ్రిల్, డ్రమ్స్, నోటుపుస్తకాలు, ఫ్యాన్స్, లైట్స్, డిక్షనరీలను పాఠశాలకు అందజేశారు. 2017 నుంచి ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. మన ఊరు, మన బడులను మనమే బలోపేతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సుస్మిత, సంతోష, పోరెళ్ల విప్లవకుమార్, రాజ్‌కుమార్‌గౌడ్, గణేష్, సాగర్, అనుదీప్, సాయి, వెంకన్న, సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**పెద్దవూర, నవంబర్ 26 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దవూర పోలీస్‌స్టేషన్ యందు రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పర మేష్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్‌యోగి, రైటర్ కిషన్, సిబ్బంది రాజు, నాగేశ్వర్ రావు, రవినాయక్, హనుమంత్, యాదగిరి, సత్యవతి పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నాగార్జునసాగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

విజయపురిటౌన్ పోలీస్‌స్టేషన్ నందుశనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాం బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు. వీరితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

**బీసీ గురుకులంలో.:** నాగార్జునసాగర్ బీసీ గురుకులం శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## నూతన గోడౌన్‌ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే



**మేళ్ళచెరువు నవంబర్ 26 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో రూ.65 లక్షల 20 వేల నిధులతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్ధ్యం గల నూతన గోడౌన్‌ను శనివారం పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి కలిసి ఉమ్మడిగా ప్రారంభించారు. ఎంపి ఉత్తమ్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీని టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయాలని, రైతులకు పంటబీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే శానంపూడి మాట్లాడుతూ రైతుబంధు, రైతు ఇన్సూరెన్స్, లిఫ్ట్‌లు, రోడ్లు, ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి, ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల సభలో సంఘ అధ్యక్షులు కాకునూరు శంభిరెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి గుమ్మిత వెంకటరెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఇమ్రాన్, అప్పిరెడ్డి, వెంకటేశ్వర్లు, అంజయ్య, బడేసాహెబ్, అంబేద్కర్, మహమూద్ సహదేవ్, పద్మ, గోవిందరెడ్డి, హనుమంతు, ఉపేందర్, మంగమ్మ, రామిరెడ్డి, పూర్ణచంద్రరావు, బాబు, బాలు, నర్సింహారెడ్డి, కొండారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నాగలక్ష్మి, నాగేశ్వరరావు, రహీం, శివ, నర్సింహారావుతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సంఘ సభ్యులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదుపై కళాజాత

**తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త**

మండలంలోని వెలిశాల గ్రామంలో ఓటు హక్కు నమోదుపై కళాకారులు అవగాహన కల్పిస్తూ శనివారం ప్రదర్శనలు నిర్వహించారు. సాంస్కృతిక సారధి జిల్లా టీం ఇంఛార్జ్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 26, 27 తేదీలలో, డిసెంబర్ 3, 4 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటర్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# నేటి నుండి తెలంగాణ రైతు సంఘం మహాసభలు

**ఏర్పాట్లు పూర్తి చేసిన ఆహ్వాన సంఘం**

**సభా స్థలాన్ని పరిశీలించిన ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

**నేడు జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన**

**30 వేల మందితో ఎన్‌జి కళాశాలలో భారీ బహిరంగ సభ**



*నల్లగొండ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త*

పోరాటాల గడ్డ నల్లగొండ జిల్లా రైతు ఉద్యమ కార్యాచరణకు వేదికైంది. వ్యవసాయ జిల్లాగా పేరొందిన నల్లగొండ జిల్లాలో ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు తెలంగాణ రైతు సంఘం 2వ రాష్ట్ర మహాసభలు ప్రారంభం కానున్నాయి. రైతు సంఘం మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిలాల్ల నుండి రైతు సంఘం నాయకులు హాజరు కానున్నారు. మూడు రోజుల పాటు జరిగే మహాసభలో రాష్ట్రంలో ఇప్పటి వరకు చేపట్టిన రైతు ఉద్యమాలను సమీక్షించుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణను రూపొందించనున్నారు. రాష్ట్రంలో రైతాంగ సమస్యలు తీవ్రమవుతున్న తరుణంలో ఈ మహాసభలు ప్రాధా న్యతను సంతరించుకున్నాయి. పట్టణంలోని ఏచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న ఈ మహా సభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 800 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆదివారం జరిగే బహిరంగ సభకు 30 వేల మంది రైతులు తరలిరానున్నారు. దీనికి జాతీయ స్థాయి నాయకులు హాజరవుతున్నారు. మహా సభను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేప ట్టారు. రైతు సంఘం మహాసభల నేపధ్యంలో ఏర్పాట్లను శనివారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పరిశీలించారు. మహా సభలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సభ ఏర్పాట్లను తయారు చేయా లని సూచించారు. ఆయన వెంట ఆహ్వాన సంఘం సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, సయ్యద్ హాశమ్, పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, నన్నూరి వెంకట రమణారెడ్డి, తుమ్మల పద్మ, మల్లం మహేష్, నలపరాజు సైదులు, కుంభం కృష్ణారెడ్డి, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, ఖమ్మంపాటి శంకర్, అద్దంకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

*నల్లగొండ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త*



ఈ నెల 29, 30 తేదీలలో జరిగే తబ్లికే జమాత్ ఆధ్వర్యంలో జరిగే ఇస్తేమా కోసం నిర్వహిస్తున్న ఏర్పాట్లను శనివారం స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు 30 వేల మందికి పైగా హాజరయ్యే ఇస్తేమాలో ముఖ్యంగా యువకులకు శాంతి, సౌభ్రాతృత్వాలను భోదిస్తారు. ఇందు కోసం మునుగోడు రోడ్డులోని ఈద్గా వద్ద భారీ ఏర్పాట్లు చేసు_్తన్నారరు. ఇందుకు సంబంధించి ఆయన ఈద్గా ప్రాంగణ మంతా కలియతిరిగి మంచి నీటి వసతి, లైటింగ్, పార్కింగ్, శానిటేషన్‌పై, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేసి వెంటనే ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.వి రమణాచారి, డిఎస్పీ, టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, ఎంఐఎం అధ్యక్షులు రజియుద్దీన్, అహ్మద్ కలీం, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ బషీరుద్దీన్, పుర్కానా, అబ్దుల్ రజాక్, కోఆప్షన్ సభ్యులు సోహెల్, తబ్లికె జమాత్, మౌలానాలు, ఇమామ్‌లు ఉన్నారు.

## ఎన్‌జి కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*నల్లగొండ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త*



స్థానిక ఎన్‌జి కళాశాలలో శనివారం రాజనీతి శాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎంతో మంది జాతీయ నాయకులు రాజ్యాంగ పరిషత్ సభ్యులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దార్శనికతతో ఆలోచించి భారతదేశ పరిస్థితులకు తగిన రాజ్యాంగాన్ని రూపొం దించారని, ప్రపంచంలోనే భారత రాజ్యాంగం ద్వారా లభించే అవకాశాలను పొందాలని సూచించారు. దుశ్చర్ల సత్యనారాయణ మాట్లా డుతూ యువత వారి యొక్క హక్కులను, భాధ్య తలను తెలుసుకుని రాజకీయాలలో యువత భాగస్వామ్యం పెరగాలని కోరారు. ఆర్డీవో జయచంద్రారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విశిష్టమైన రాజ్యాంగమని, అట్టి రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను యువత తెలుసు కోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అందరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని తద్వారా భారత ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మునీర్, అంతటి శ్రీని వాసులు, వైవిఆర్ ప్రసన్నకుమార్, శీలం యాదగిరి, మల్లేశం, యాద గిరిరెడ్డి, వేణు, వెంకటరెడ్డి, భాగ్య లక్ష్మి, శివరాణి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఒక కొత్త ట్రాన్స్ ఫార్మర్, 25 డమ్మీ రైఫిల్స్ ఎన్ సిసి బి,సి సర్టిఫికెట్ పరీక్షల ప్రాక్టీస్ కోసం ఉపయోగ పడతాయని, వాటిని కళాశాలలో ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్, సూప రింటెండెంట్ కోటేశ్వరరావు, అధ్యాపకులు శాసన మండలి చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే కళాశాలకు కావాల్సినటువంటి ట్రాన్స్ ఫార్మర్, డమీ ్మ రైఫిల్స్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

*నల్లగొండ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గంగుల చందు వంశీ యాదవ్ అన్నారు. శనివారం స్థానిక నాగం హాస్పిటల్ ఆధ్వర్యంలో పట్టణంలోని 39వ వార్డు గాంధీనగర్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా ప్రజలు ఉచితంగా పరీక్షలు చేయించుకుని మందులు క్రమంగా వాడాలన్నారు. ఈ క్యాంపు ఏర్పాటు చేసిన నాగం ఆసుపత్రి చైర్మన్ నాగం వరి ్శత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపమ్మ, మాజీ కౌన్సిలర్ అల్లి వేణు యాదవ్, రంజిత్, దాసరి సాయి యాదవ్, మామిడి పద్మ, ప్రగతి యూత్ సభ్యులు దాసరి సతీష్ యాదవ్, కత్తుల చక్రి, మాడుగుల ఆనంద్, శివ, శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను ఎత్తిపడుదాం

*నల్లగొండ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త*



అమరుల ఆశయసాధన అమలుకు మనమంతా ముందుకు సాగాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు విమలక్క పేర్కొన్నారు. భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 38వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో అమరుల సంస్మరణ సభను తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రస్తావించబడిన హక్కులను కాలరాస్తున్న సందర్భంలో ఈ సభ జరుగు తుందన్నారు. నూటికి 80 శాతం మంది ఉన్న పేదలకు అన్యాయం జరుగుతుందని వారి పక్షాన గోదావరి లోయ నుండి పాలేరు వరకు వారధి కట్టి చంద్ర పుల్లారెడ్డి, నీలం రామచంద్రయ్య లాంటి ఎంతో మంది అమరు లయ్యారన్నారు. వారి స్ఫూర్తిని ఎత్తి పట్టాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంలో విద్య కాషాయీకరణకు బలవు తుందన్నారు. హిందు ఫాసిస్టులు దేశంలో తీవ్రమైన దుర్మార్గాలకు పాల్పడుతున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో తీవ్ర నిర్బంధం కొనసా గుతుందని, దీనిపై ప్రజలు నిరసన తెలుపుతున్నారన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య మాట్లాడుతూ తరతరాలుగా జరుగు తున్న త్యాగాన్ని ఆకలింపు చేసుకుని తెలంగాణ గడ్డ ఎరుపుకు మెరుపులు దిద్దిందన్నారు. రాజ్యాంగం రాస్తున్న కాలంలోనే తెలంగాణ సాయుధ పోరాటం జరుగు తున్నందున రాజ్యాంగంపై తెలంగాణ సాయుధ పోరాట ప్రభావం ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఆదేశిక సూత్రాలలో తెలంగాణ సాయుధ పోరాట ఆంక్షలు దాగి ఉన్నాయన్నారు. ఈ కార్య క్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మోహన్ బైరాగి, మల్సూరు, పటోళ్ల నాగిరెడ్డి, బొమ్మకంటి కొమురయ్య, మల్లేశం, పందుల సైదులు, భీమార్జున్, రమ, రాకేష్, రాజేశ్వరి, అనిత, సుధాకర్ పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ గోడపత్రికల ఆవిష్కరణ

*చండూరు రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త*

మాదిగ జెఏసి ఆధ్వర్యంలో ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి నాయకత ్వంలో నిర్వహించే ఛలో ఢిల్లీ గోడపత్రికలను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మాదిగ జెఏసి జిల్లా



అధ్యక్షుడు కురుపాటి సుదర్శన్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మాదిగలు న్యాయమైన పోరాటం చేస్తున్నప్పటికీ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు మాదిగలపై మొండి వైఖరిని అవలంభిస్తూ మాదిగ జాతిని అణగదొక్కే ప్రయత్నం చేయడం నిజంగా భాదాకరమన్నారు. డిసెంబర్ 12, 13 తేదీలలో ఛలో ఢిల్లీ, జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం, మహాధర్నాకు పిలుపునిస్తూ జెఏసి పిలుపునిచ్చిందన్నారు. తెలంగాణలో మాదిగలకు జనాభా ప్రాతిపదికన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి కరుణశ్రీ, రవీందర్, తలారి జంగాలు, శంకర్, వరికుప్పల సురేష్, గాదెపాక అర్జున్, లింగుస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోనేటి ఎల్లయ్య మృతి పార్టీకి తీరని లోటు

*కేతేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుడివాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేటి ఎల్లయ్య మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లయ్య మృతి కాంగ్రెస్ పార్ట్ీకి తీరనిలోటన్నారు. ఆయన వెంట ఎంపిటిసి గాజుల ప్రభాకర్, మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్, నాయకులు రాచకొండ లింగయ్య, కోనేలి ఎల్లయ్య, టేకుల సుధాకర్, చిత్తలూరి రవి, వెంకన్న, సైదులు, గాజుల మాదయ్య, ఎండి యూసుఫ్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



*నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అన్నారు. అంబద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం దేశ ప్రజలకు హక్కులు, భాద్యతలు కల్పించడంతో పాటు పరిపాలన విధానానికి రాజ్యాంగం మార్గదర్శకమైందన్నారు. అదే విధంగా సిరిపురం, కరివిరాల, మోడల్ స్కూల్‌లలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్‌లో రాజ్యాంగ పీఠికను విద్యార్థులు చదివి వినిపించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. తెల్లబెల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీస్ స్టేషన్‌లో, స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ఎంఈఎఫ్ నాయకులు పర్వతాలు, ఎ. వెంకటేశ్వర్లు, ఈశ్వర్, శాంతయ్య, రాములు, నాగరాజు, గోపి, శ్రీను, శ్రీధర్, రవికృష్ణ, సుధీర్, దున్నా శ్రీనివాస్, మందుల శ్రీనివాస్, క్రాంతికుమార్, తెల్లబెల్లి సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, ప్రధానోపాధ్యాయుడు శౌరి, షరీఫ్, ఉపాధ్యాయులు వేణుగోపాల్‌రావు, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కెవిపిఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నడిగూడెంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

### జిల్లా వ్యవసాయ కార్మిక సంఘు మహాసభలు ప్రారంభం

*నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త*



వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం కష్టించి వ్యవసాయం చేస్తూ పంటలను పండిస్తూ అన్నదాత ఇబ్బందులు పడుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యలను పట్టించు కోవడంలో విఫలమయ్యాయని విమర్శించారు. దేశంలో 60 శాతం మంది కూలీలు వ్యవ సాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. వారి సంక్షేమాన్ని పాలకులు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 5 వేలు ఫించన్ ఇవ్వాలన్నారు. కార్మికులకు విద్య, వైద్యం, ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. కూలీ బంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాల న్నారు. పేదల సమస్యలు పట్టించు కోకుండా పాలకులు కాలం గడుపుతున్నారన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికై కార్యాచరణను సిద్ధం చేసి సమస్యల సాధనకై ఉద్య మించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు వెలిదె పద్మావతి కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. సంఘ కార్యకలాపాల సమీక్ష నివేదికను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రవేశపెట్టారు. పద్మావతి, నగేష్ సభకు అధ్యక్షత వహించగా రైతు సంఘం సహాయ కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు ముల్కలపల్లి రాములు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, నర్సింహా రావు, బెల్ల ఒకొండ వెంకటేశ్వర్లు, సత్యం, హుస్సేన్, అంజయ్య, శ్రీను, బెల్ల ఒకొండ సత్య నారాయణ, ఏనుగుల వీరాంజనేయులు, సుధాకర్‌రెడ్డి, కాసాని కిషోర్, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో శారీరక, మానసిక ప్రశాంతత

*కోదాడ రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అయ్యప్ప దీక్షా స్వాముల ఇరుముడి మహోత్సవంలో ఎంపిపి చింతా కవితారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూతనాథుడు, పంచగిరీషుడు అయ్యప్ప దీక్ష యోగాతో అనుసంధానంగా ఉండడంతో శారీరకంగానూ, మానసికంగానూ పటిష్టంగా ఉంటారని, దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కఠిన నియమ నిష్టలతో అయ్యప్ప దీక్ష చేయడం శారీరక, మానసిక పునరుత్తేజానికి దోహదం చేస్తుందన్నారు. మోక్షసాధనకు ఏకైకమార్గం భక్తి అని, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని ప్రార్ధి స్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి సురేష్‌నాయుడు, గురుస్వాములు ఆకుల శేఖర్‌స్వామి, శెట్టి శ్రీనివాసరావు, గోపి, రామాంజి, శ్రీను, నర్సింహారావు, గోవిందస్వామి, రామకృష్ణ, సతీష్, సాయి, రోహిత్, జశ్వంత్, ఎల్లేష్, నాగేశ్వరరావు, బాలకృష్ణ, రామానాయుడు, రామరాజు, గోపయ్య, గురుస్వాములు, దీక్షాస్వాములు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికులకు కార్పోరేట్ వైద్యం అందించాలి

*మునగాల, నవంబర్ 26 ప్రభాతవార్త*

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్కా సోమయ్యగౌడ్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన భవన నిరా మ్మణ కార్మిక సంఘ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న క్రమంలో, పనికి వెళ్లే క్రమంలో అనేక మంది కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో మండల కేంద్రంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు గాయపడ్డారన్నారు. గాయపడిన కార్మికులను పరామర్శించి గోపి, కమలమ్మకు రూ. 1000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఉప్పతల వెంకన్న, సోమపంగు వీరబాబు, దస్తగిరి, మామిడి నాగేంద్రబాబు, అల్లి నాగరాజు, కోల ఆంజనేయులు, వేముల రాజు, ఎల్లయ్య, ఆరోగ్యం, కనకయ్య, లక్ష్మయ్య, శ్రీను, సైదా, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.



## కిట్స్‌లో టాస్క్ క్లాసుల ముగింపు

*కోదాడ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరు రోజుల టాస్క్ క్లాసులు శనివారంతో ముగిశాయి. టాస్క్ ట్రెయినర్ కె. రమేష్ మూడవ సంవత్సరం ఈసీఈ విభాగ విద్యార్థులకు ప్రోగ్రా మింగ్ స్కిల్స్ అండ్ లాజికల్ ట్రైనింగ్, జావా, సీ లాంగ్వేజ్ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్య నారాయణ మాట్లాడుతూ ఈ టాస్క్ తరగతులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీల్లో సులువుగా ఉద్యోగాలు పొందుటకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డాక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

*కోదాడ రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త*



క్రికెట్‌లో రాణించి కోదాడకు పేరు తేవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రికెట్ టోర్నమెంట్ జెర్సీని ఆవిష్కరించి క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రీడల సాధనకు గ్రామాల్లో ప్రభుత్వం క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తుందన్నారు. క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఒత్తిడిలో ఉండి వాటి నుండి బయట పడేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. యువత క్రికెట్‌లో రాణించి కోదాడకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిపి కవితారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అంజన్‌గౌడ్, బెజవాడ శ్రవణ్, అనంతుల ఆంజనేయులు, నర్సింహారావు, ఉపేందర్, వంశీ, క్రీడాకారులు లాజర్ పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్

*అనంతగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన అనంతగిరి ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన నూతన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ సంతోష్ కిరణ్ పరిశీలించారు. నూతన ఓటర్ నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు. 18 సంవత్సరాఆలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జానకిరాంరెడ్డి, రజనీకాంత్, జానీ, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఆర్వీఎం ఆస్పత్రిలో ఉచిత వైద్య సేవలు

*రాజాపేట, నవంబర్ 26 ప్రభాతవార్త*

రాజాపేటకు చెందిన 35 మందిని శనివారం ఆర్వీఎం ఆసుపత్రికి ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లారు. కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్ ,గౌట లక్ష్మణ్, ఎర్రగోకుల జస్వంత్, తదితరులున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

మునగాల, నవంబర్ 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగాల గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో శనివారం భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ నిర్మాణంతో అన్ని వర్గాల ప్రజలు హక్కులు పొందారన్నారు. రాజ్యాంగ ఆమోదంతో స్వేచ్ఛ, సమానత్వం సంపూర్ణంగా ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. దేశ ప్రజలందరికీ సమన్యాయం కలిగే విధంగా రాజ్యాంగ నిర్మాత చేపట్టిన ప్రణాళికలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయం ముందు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్. వెంకన్న, కార్యదర్శి శ్వేత, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు రూప, ఎల్లమ్మ, మణి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, రాజేష్, చిర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుల పద్మావతి మృతి భాదాకరం

కోదాడ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త



సీనియర్ న్యాయవాది ఎస్ఆర్‌కె మూర్తి సతీమణి శ్రీనివాసుల పద్మావతి మరణం తనను తీవ్రంగా భాదించిందని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచితనానికి, మానవత్వానికి మారుపేరుగా ఉంటూ అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశారని, వారి అకాల మరణం తనను ఎంతో కలచివేసిందన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార సీతయ్య, బాజాన్, రవినాయక్, ఒరుగంటి పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై ప్రత్యేక గ్రామసభ

అనంతగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని వాయిలసింగారంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం 2023-24 సంబంధించిన ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టబోయే పననులపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఏపీవో గోదేశి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు భూమి అభివృద్ది పనులు, చేపల చెరువుల నిర్మాణ పనులు, కూరగాయల సాగు, రకరకాల అభివృద్ధి పనులు చేయించుకోవాలని సూచించారు. అనంతరం అట్టి పనులకు గ్రామసభ ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసీ వెంకన్న, టీఏలు శ్రీలక్ష్మీ, సుజాత, గ్రామపంచాయితీ కార్యదర్శి మౌలానా, వార్డు సభ్యులు కొల్లు స్వప్న సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్, మేట్‌లు కొల్లు సుబ్బారావు, పిట్టల శ్రీను, గ్రామపంచాయితీ సిబ్బంది విజయ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా షుగర్, బిపి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, సభ్యులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీకి బలం

### - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త



నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్‌లోకి చేరుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ప్రొ. ఇనుగుర్తి అనిల్‌కుమార్ తన అనుచరులతో కలిసి శనివారం ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.2 లక్షల బీమా చెక్కును అందిస్తున్నామని, సిఎం కెసిఆర్ నేతృత్వంలో పల్లెలు, పట్టణాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ముఖ్య నాయకులు గీద శివారెడ్డి, కుంట సైదులు తదితరులు పాల్గొనా న్నరు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

చింతపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త



ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బసవాపురం యాదగిరి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది. యాదగిరికి ఇరువురు ఆడపిల్లల చదువు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటుండగావిషయం తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్‌లో వారి కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట వైస్ చైర్మన్ మాద్గుల శిరీష, ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్, పాపయ్య, బాస లక్ష్మణ్, శేఖర్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఓటర్ల నమోదు

నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అరు ్లైన వారి నుండి ధరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్ నాగే శ్వరరావు పోలింగ్ బూత్‌లను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలిచ్చారు. డిసెంబర్ 3,4 తేదీలలో ధరఖాస్తులు స్వీక రించనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్స రాలు నిండే వారు ధరఖాస్తులు చేసు కోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్స య్య, ఆర్ఐలు సరస్వతి, గోపాలకృష్ణ, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆణిముత్యాలుకు ఆర్ధిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన విద్య, వైష్ణవిలు జాతీయ స్థాయి షూట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్రీడా ఆణిముత్యాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని కలిశారు. ఆదిలాబాద్‌లో జరగనున్నజాతీయ స్థాయి షూట్‌బాల్ పోటీలలో పాల్గొనేందుకు అయ్యే ఖర్చును ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ప్రతిభ చూపించి హుజూర్‌నగర్‌కు పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, గుంజ భవాని, యడ్ల విజయ్‌లు పాల్గొన్నారు.

## పాముకాటుతో బాలుడు మృతి

అబ్బాయిపాలెం గ్రామంలో పాముకాటుతో పుట్టబంతిని భాస్కర్ (17) మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన పుట్టబంతిని సుధాకర్ కుమారుడు అక్కడ మేకలు కాస్తుండగా రక్తపింజర పాము వచ్చి కాటువేసినట్లు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అక్కడ కూడా డాక్టర్ వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. బాలుడి మృతి పట్ల కుటంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

గార్ల, నవంబర్26 ప్రభాతవార్త:

అసమానతలు లేకుండా ప్రతిఒక్కరికి విద్యఅందాలనే లక్ష్యంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను




స్ఫూర్తిగా తీసుకొని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఆరెం నరసమ్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు అన్నారు. భారతరాజ్యాంగ ఆవిర్భావ ధినోత్స వం సందర్భంగా శనివారం డిగ్రీకళాశాలలో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యు శ్రీనివాస్ ఆద్వర్యంలో జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వేర్వేరు కార్యక్రమాలలో వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలు, లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. విద్య సమాజానికి దిక్సూచిలా పనిచేస్తుందని, ప్రతిఒక్కరు విద్యనేర్చుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతిజ్ఞను అందరిచేత ప్రతిజ్ఞ చేపించారు. ఈకార్యక్రమంలో కళాశాలల అద్యాపకులు డీ.చార్లీ, అజిత్, ఆలేటిరాజేష్, గులగట్టు సుందరయ్య, వెంకన్న, రఘుబాబు, కొప్పిశెట్టి సురేష్, బి.జోగ్యానాయక్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, టి.నాగేశ్వరావు, రాంబాబు, శ్రీనివాస్, ప్రసాదరావు, సుజాత, స్రవంతి, పి.నాగేశ్వరావు, నాన్‌టీచింగ్ అశోక్‌రెడ్డి, హారూన్, రషీద్, విమల, అంబేద్కర్, రాజశేఖర్, విద్యార్థులు, తదితరులున్నారు.

## సంకల్ప బలం ఉంటే లక్ష్యం చేరుకోవచ్చు

కురవి, నవంబర్ 26, ప్రభాతవార్త:



విద్యార్థులు తమ సంకల్పం బలంగా ఉంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెరాస మండల యూత్ నాయకులు గుగులోతు రవి నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాగార్జున విద్యాలయంలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్స వాన్ని పాఠశాల యాజమాన్యం నిర్వహించి ఈ ముగింపు కార్యక్రమానికి విద్యార్థిగా ఆయన పాల్గొని విద్యార్థులు చదువుతో పాటు తమ లక్ష్యాలను నిర్ణయించుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. అనంతరం అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల ప్రిన్సిపల్ గుగులోతు రవి, విద్యార్థి ఉద్యమ నాయకుడు పోలేపాక వెంకన్న, బిసి సెల్ మండలాధ్యక్షులు పెద్దబోయిన శ్రీశైలం, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో టిఆర్ఎస్‌లో భారీ చేరికలు

### టిడిపికి మండలపార్టీ అధ్యక్షులు తోటకూరి గుడ్‌బై

*కట్టంగూర్, నవంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ తెలుగుదేశంపార్టీ మండలపార్టీ అధ్యక్షులు తోటకూరి యాదయ్య ఆపార్టీకీ రాజీనామా చేసి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీగా, అధికారపార్టీగా ఎంతో అభివృద్ధి కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ప్రజా సంక్షేమం కోసం సీఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారు.అని రాష్ట్ర ప్రభుత్వం చేబడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి, ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, నేతలు తెరాస వైపు పరుగులు పెడుతున్నారన్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి సముచితమైన స్థానం ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, వార్డుసభ్యులు ఏరు చంద్రయ్య, చింత ఎల్లేష్, మాదగోని



స్వరాజ్యంసైదులు, గ్రామశాఖ అధ్యక్షులు కత్తుల అయ్యన్న, మాజీ వార్డుసభ్యులు తండు సైదులు, గుండగోని తిరుపతయ్య, గొలుసుల రాములు, సుబ్రమణ్యంలతోపాటు దాదాపు 100మంది ఉన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, కలిమెర సర్పంచి పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, ఉపసర్పంచి నాగోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

*డిండి,నవంబర్ 26 ప్రభాతవార్త*

డిండి మోడల్ స్కూల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యాంగం యొక్క విశిష్ట తను,గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఓ.నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగ రచనకు బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు.ఈకార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ఆర్.కరుణాకర్‌రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస చారి,అధ్యాపకులు అంజయ్య,జయంతి,రఘునందన్,జ్యోతి,సునీత, విజయ,సత్య నారాయణ,పల్లవి, అనిత, రవి,సోమయ్య, చెన్న య్య,మల్లయ్య,ఆంజ నేయులు ,విజయ్ పాల్గొన్నారు. అదేవిధంగా డిండిలోని ఎంపిడిఓ కార్యాల యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని



ఘనంగా నిర వ్హహించారు.ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ గిరిబాబు, ఎంపిఓ కేదార్‌నాథ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కొండమల్లేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అదర్శమని సర్పంచి వంది. రుద్రమ్మ శ్రీను పేర్కొన్నారు. శనివారం భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు దేశంలో ప్రజాస్వామ్యయుత సుస్థిర పాలన సమగ్రతకు అంబేద్కర్ రచించిన రాజ్యంగమే ప్రామాణికమన్నారు. అన్ని వర్గాల సంక్షేమం సమగ్ర అభివృద్ధికి పాలకులు రాజ్యాంగాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచి ఏకుల సురేష్, వార్డు సబ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో... విద్యార్థులు రాజ్యాంగాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రాజ్యంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రవటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కోర్ర లోక్యానాయక్, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, సైదానాయక్, జగదీష్, అక్కిరెడ్డి, చంద్రయ్య, నీరజ, ఉమామహేశ్వర్, మంజుల, ఆశోక్, నల్లా నర్సింహ్మ, ఆశోకెడ్డి, సరస్వతి, కలమ్మ, డిజే నర్సింహ్మారావు, అక్కయ్య, అజహరతి, ఆశోకకుమార్, సూర్య, సీతరాం నాయక్, నాగరాజు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*కొండమల్లేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర బక్య ఉపాధ్యా ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గనిమల్ల శ్రీరాములు పాలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్న పాఠశాలలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలకు సంబంధించిన వాల్ ఫోస్టర్‌ను ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణతో కలిపి ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పాధ్యాయులకు ప్రమోషన్స్, బదిలీలు వెంటనే చేపట్టాలని సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. యన్ఈపి 2020ని రద్దు చేసి అందరికీ సమానమైన నాణ్యమైన ఉచిత విద్య అందించాలని డిమాండ్




చేశారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలన్నారు. ఈనెల 27,28 తేదీలలో మిర్యాలగూడలో జరిగే జిల్లా మహాసభలకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో టీపెస్ యూటీవీస్ రాష్ట్ర నాయకులు నల్లా నర్సింహ, జిల్లా దేవకుమార్,మండల కార్యదర్శి సంజీవ్‌కుమార్, జనార్థన్‌రెడ్డి, అక్కిరెడ్డి, డిజే నర్సింహారావు, నస్రిమిన్‌బేగం, వహీదా, నీరజ,లింగారెడ్డి, గోవర్థన్‌రెడ్డి పాల్గొన్నారు.

## యూనియన్ బలోపేతానికి కృషి

*డిండి, నవంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలోని టీయూడబ్ల్యూజే(హెచ్ 143) యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని డివిజన్ నాయకులు నారాయణ ఆంజనేయులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో సభ్యత్వ స్వీకరణ పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ సభ్యత్వం స్వీకరించిన జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే (హెచ్ 143) గుర్తింపుకార్డుతోపాటు రెండు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా మహాసభలు డిసెంబర్‌లో జరుగుతాయని, జనవరిలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మండల రిపోర్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ దేశాలకు మన రాజ్యాంగం ఆదర్శం

### ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య

*కట్టంగూర్, నవంబర్ 26 ప్రభాతవార్త*

యూవత్ ప్రపంచదేశాలకు మన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆదర్శంగా నిలవడంతోపాటు దిక్సూచిగా మారిందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని లిఖించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మహ్మద్ ఆథర్ ఫర్వేజ్, సూపరింటెండెంట్ చలపతి, ఎపిఓ కడియం రాంమోహన్, మాజీ సర్పంచి గద్దపాటి దానయ్య, వనం రాంబాబు పాల్గొన్నారు.

## విగ్రహ ఏర్పాటుకు ఎంపిపి విరాళం

*నకిరేకల్, నవంబర్ 26 ప్రభాతవార్త*

నకిరేకల్ మండలంలోని తాటికల్‌లో ఏర్పాటు చేస్తున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు యూత్ కమిటీ సభ్యులు అడిగిన వెంటనే నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు స్పందించి ముందుకు వచ్చి రూ.20వేల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అంబేద్కర్ గారి రాజ్యాంగ పుణ్యమే నేడు సబ్బండ వర్గాల ప్రజలు స్వేచ్ఛగ జీవిస్తున్నారన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

*నకిరేకల్, నవంబర్ 26 ప్రభాతవార్త*



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్రత్వాలను అందిస్తూ 1949 నవంబర్ 26న ఆమోదించిన రోజు భారత రాజ్యాంగ దినోత్సవమని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు.శనివారం నకిరేకల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు యం.డి.యూసుఫ్, మైనారిటీ నాయకులు రియాజ్‌ఖాన్, భూతుకూరి వెంకట్‌రెడ్డి,పవన్‌రెడ్డి, చెనగోని రాజశేఖర్‌గౌడ్,నర్సింగ్ మహేష్,దైద సురేష్,నాగరాజు ,మహేష్, ప్రబుకుమార్,శరత్,వంటెపాక సతీష్,నల్గొండ మహేష్,గిరి,పందిరి సతీష్ పాల్గొన్నారు.

## రాజ్యాంగస్ఫూర్తితో సేవలందించాలి

*డిండి, నవంబర్ 26 ప్రభాతవార్త*




స్థానిక దొంతినేని నర్సింహారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం యూనిట్ 1,2ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ తాడిశెట్టి నర్సింహ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం పార్లమెంట్‌లో ఆమోదించబడిందన్నారు. భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దాసర్ల ఆంజనేయులు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎం.సంతోష్‌కుమార్,వై.కృష్ణయ్య,అధ్యాపకులు ఈటూరు సుధీర్‌కుమార్, పాండురంగయ్య, ఉషారాణి,రెడ్యానాయక్, బాలరాజు, హర్షకుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రజాస్వామ్యం ప్రజ్వరిల్లుతుంది

**భువనగిరి టౌన్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రజాస్వామ్యం ప్రజ్వరిల్లుతుందని తెలంగాణ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ రాజేశం, ప్రత్యేక అతిథి విశ్రాంత జిల్లా న్యాయమూర్తి నిమ్మ నారాయణ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బుల కేశవరెడ్డి, గవర్నమెంట్ ప్లీడర్ నాగారం అంజయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జె.రాజేశం, ప్రత్యేక అతిథిగా నిమ్మ నారాయణ, గౌరవ అతిథులుగా జిల్లా సెషన్ జడ్జ్ బాలబాస్కర్‌రావు, మొదటి అడీషనల్ జిల్లా సెషన్ జడ్జ్ మారుతి దేవి, భువనగిరి ఆర్డిఓ భూపాల్‌రెడ్డి, అడీషనల్ సీనియర్ జడ్జ్ కవిత, డిసిపి నారాయణరెడ్డి, హైకోర్టు న్యాయవాది రఘునాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మనదేశ రాజ్యాంగాన్ని రచనా కమిటీ అధ్యక్షులు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోని ఇతర దేశాల రాజ్యాంగాలను చదివి వాటిని క్రోడీకరించి 2 సంవత్సరాల 11 నెలలు 18 రోజులు శ్రమించి రాజ్యాంగాన్ని రూపొందించాడన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని, ఇది మహోన్నతమైన రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పులిమామిడి బాలకృష్ణ, నాయకం రమేష్‌కుమార్, సింగబోయిన మల్లేశ్ యాదవ్, ఆకుల అంజనేయులు, వేదేశ్వర్, ప్రధాన కార్యదర్శి పల్లె రాంరెడ్డి, ఈవి గౌడ్, అర్జున్, మల్లేశ్, కిరణ్, జయ, రేణుక, నారాయనమ్మ, శారధ, అయిలయ్య, కిషన్, ప్రమోద్, గుండ్ల స్వామి, వీరస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మిగులు భూములను పేదలందరికీ పంపిణి చేయాలి

**మోత్కూర్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో భూపంపిణి ద్వారానే ఆర్థిక సమానత్వం వస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత ్వం మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్‌లో జిల్లా ద్వితీయ మహాసభలు ప్రారంభించారు. సుమంగళి హాల్‌లో జరిగిన మొదటి రోజు సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వెంకటరాములు మాట్లాడుతూ పాలకులు దేవాలయాలకు, ప్రాజెక్టులకు, రోడ్లకు, పారిశ్రామిక వేత్తలకు మిగులు భూములు కేటాయిస్తున్నారు తప్ప పేదవాడు జీవించడానికి ఇంటి స్థలం కానీ, సాగు చేసుకుని జీవించడానికి సేద్యం భూమి కానీ ఇవ్వడంలేదని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లక్షలాదిమంది ని రుపేదలు ఇండ్ల స్థలాల కోసం 7,8 సంవత్సరాలుగా ఎదు రుచూస్తున్నారని, ప్రభు త్వం అనవసరమైన వాటికి డబ్బులు కేటాయించి నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కూలీ రూ.600 ఇవ్వాలని, కేరళ రాష్ట్రంలో వ్యవసాయ కూలీకి రూ.700 ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు. భూమి కోసం, కూలీ రేట్ల పెంపు కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్ట పరిరక్షణ కోసం వ్యవసాయ కూలీలు పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యురాలు రాచకొండ రాములమ్మ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు వల్లంబట్ల శ్రీనివాసరావు, మండల,పట్టణ కార్యదర్శులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ, చామకూరి శ్రీను, చామకూరి శోభ, గుండు లక్ష్మి, జయమ్మ, ఎం.పద్మ, అంజనేయులు, అంజమ్మ, రాచకొండ కనకయ్య, మెతుకు సాయిలు



## భారత రాజ్యాంగాన్ని అందించిన మేధావి డాక్టర్ అంబేద్కర్

**మోటకొండూర్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అది రూపొందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని జిల్లా బిసి సంక్షేమ అధికారి యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాలలో 73వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని యాత్ర స్వచ్ఛంద సంస్థ పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ వడ్డేబోయిన శ్రీలత, ఎస్సై మధుసూదన్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగంలో పొందుపర్చడం వల్లే ఉచిత విద్య, వైద్యంతో పాటు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు శైలజ, నవనీత, బాగ్యలక్ష్మి, లీలావతి, గీత, పూర్ణిమ, లక్ష్మీప్రభ, మమత, వీణ, అరుణ, సమీన, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## 73వ రాజ్యాంగ దినోత్సవం

**వలిగొండ, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో 73వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపుదిద్దుకుందని ప్రజాస్వామ్య లౌకికవాదం, పేదరిక నిర్మూలన, సమూల మార్పులు జరగాలని ఆశిస్తే జరగడంలేదని నిరాశచెందారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మ సిద్ధాంత వ్యవస్థను తీసుకురావడానికి కు ట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీరాముల నాగరాజు, శీలం స్వామి, పెరుమండ్ల యాదగిరి, గంగారం రమేష్, రాపోలు కుమార్, పబ్బు నర్సింహ, ఎల్లంల పాండు, మహేష్, ఎర్ర మహేష్, వేముల నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన్ వాటర్ ఫిల్టర్‌కు షెడ్డు ప్రారంభం

**మోటకొండూర్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం నూతనంగా నిర్మించిన వాటర్ ఫిల్టర్ షెడ్డును సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్ధం నూతన వాటర్ ఫిల్టర్ షెడ్డును నిర్మించి వాటర్ ఫిల్టర్ ద్వారా ఉచిత నీరు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ ప్రజలకు ఉచితంగా మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లేష్, జహంగీర్, స్వరూప, గ్రామ ప్రజలు రామకృష్ణ, తిరుమల్‌రెడ్డి, విజయ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శశికాంత్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నా

## బిజెపిలో పలువురు చేరిక



**భువనగిరి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** బిజెపి నాయకులు జిట్ట బాలకృష్ణారెడ్డి భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నపురం శ్రీనివాస్ తదితరులు బిజెపిలో చేరారు. అలాగే పాశం కుమార్, తిరుపతి, సోలిపురం నాగార్జునరెడ్డి, నీల బాను, బాస్కర్, మందడి రాజురెడ్డి, రాసాల రాజు, రత్నపురం శివ, గొర్ల మహేష్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో పోట్ల శ్యాంగౌడ్, సోమారం శంకర్, సురకంటి రంగారెడ్డి, కడెం సాయిలు, కొమ్ము బాస్కర్, మైసగోని వెంకటేశ్ గౌడ్, కాసాని వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యంగ దినోత్సవ వేడుకలు



**అడ్డగూడూర్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన రాజ్యాంగం ఆమోదింపబడిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూమాలతో నివాళులు అర్పించారు. భారత దేశానికి దృఢమైన రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా బహుజన వార్గాలకు రిజర్వేషన్ల ద్వారా రాజ్యాధికారం సాధించేందుకు ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి దర్శనాల అంజయ్య, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌నాథ్, మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్, మండల నాయకులు శ్రీరాముల అయోధ్య, జనార్దన్‌రెడ్డి, అశోక్ గౌడ్, అరవింద్, అ ంజయ్య, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై కళాబృందంచే విద్యార్థులకు అవగాహన

**మోటకొండూర్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**



మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రాచకొండ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళా బృందం వారు బాల్య వివాహాలపై షీటీం ప్రాముఖ్యత, సైబార్ నేరాలు మొదలైన అంశాలపై కళాజాత నిర్వహకుడు కృష్ణ, హెచ్‌సిహబీబ్ ఆధ్వర్యంలో ఆట పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, కానిస్టేబుల్ దుర్గాభవాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం, రాగిజావ పంపిణి

**మోటకొండూర్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, ఎస్సై మధుసూదన్ అల్పాహారంగా రాగిజావను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, సత్యనారాయణ, వినోద్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ భవిష్యత్ కోసం బిజెపిలోకి రాలేదు

## మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్

*భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

తాను రాజకీయ భవిష్యత్ కోసం బిజెపి లోకి రాలేని రాష్ట్ర భవిష్యత్తే లక్ష్యంగా బిజెపిలో చేరానని మాజి ఎంపి బూర నర్స య్య గౌడ్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిలా ్ల రాయగిరి వద్ద నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బిజెపి నాయకులను మమేకం చేసుకుంటూ ముందుకు వెళ్తానని అన్నారు. తాను డాక్టర్ జెఏసి కన్వీనర్‌గా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోశించినట్లు తెలంగాణ ఏర్పాటే లక్ష ్యంగా పనిచేసినట్లు తెలిపారు. కానీ ఎంపి గెలిచిన తదుపరి పార్లమెంటు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేసినట్లు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేసినట్లు అలాగే బీబీనగర్ వద్ద ఎయిమ్స్ నిర్మాణానికి కేంద్ర మంత్రితో మాట్లాడి ఆమోదింపజెసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్టంలో ప్రతీ స్కీం వెనుక ఒక స్కామ్ ఉందన్నారు. పార్లమెంట్ సభ్యునిగా కొనసాగిన క్రమంలో భువనగిరి అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం సహకరించింది కానీ రాష్ట్ర ప్రభుత్వం సహకరించనందునే కొంత అభివృద్ధి చేయలేకపోయానని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్టంలో గడీల నియంతృత్వ పాలన విముక్తి కోసం



నిరంతరం కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ్టలో బిజెపిని అధికారంలోకి తేవడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు, జిట్ట బాలకృష్ణారెడ్డి, సుదగాని హరిశంకర్ గౌడ్, పోత్తంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, కర్ణాటి దనుంజయ్, పాశం బాస్కర్, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, నర్ల నర్సి ంగ్‌రావు, బందారపు లింగస్వామి, పంచెద్దుల బాల్‌రాం, మాయ దశరథ, మాజి మున్సి పల్ చైర్మన్ సుర్వి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పిట్టల అశోక్, వంగేటి విజయబాస్కర్ రెడ్డి, పాదరాజు ఉమాశంకర్‌రావు, జనగాం కవిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపకార వేతనం... విద్యార్థి ఉన్నత చదువుకు ఊతం

**డిసెంబర్ 18న పరీక్ష**

**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ. 12 వేలు ఉపకార వేతనం**

**సర్కారు బడిలో చదివే 8వ తరగతి విద్యార్థులకు అవకాశం**

*చిట్యాల రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త*

చదువుకోవాలనే కోరిక ఉన్నా ఆర్థిక స్థోమత సరిగ్గా లేక ఎంతో మంది పేద విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ తరుణంలో ప్రభుత ్వం పలు ఉపకార వేతనాలను ప్రతి ఏటా అందిస్తోంది. వీటిని అందిపుచ్చుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగుతున్నారు. పరీక్షలో ప్రతిభ కనబర్చే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపకార వేతనాలను(ఎన్ఎంఎంఎస్) అందిస్తుంది. నాలుగు సంవత్సరాల పాటు ఉపకారం అందుకుంటూ ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంది. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ స్థాయిలో ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున 9వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ పూర్తయ్యే వరకు నాలుగు సంవత్సరాల పాటు ఉపకార వేతనం అందిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు అర్హులు. ధరఖాస్తుల ప్రక్రియ పూర్తి అయింది. వచ్చే నెల 18న జిల్లా కేంద్రంలో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. *ప్రణాళికతో చదివితేనే విజయం వరిస్తుంది...*ఇందులో మొత్తం 180 యమార్కులు ఉండగా పరీక్షలో రెండు విభాగాలు ఉంటాయి. మొదటిది(పార్టు-1) మానసిక సామర్థ్య పరీక్ష 90 ప్రశ్నలకు 90 మార్కులు ఉంటాయి. ఇందులో రీజనింగ్ ఎబిలిటీస్, సంఖ్యాశాస్త్రం, పదాల భిన్న పరీక్ష, నంబర్ అనాలజి, అల్ఫాబెట్ అనాలజి, కోడింగ్ - డీకోడింగ్, లాజికల్ ప్రశ్నలు, వెన్ చిత్రాలు, మిర్రర్ ఇమేజెస్, వాటర్ ఇమేజెస్ తదితర అంశాలలో ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ఏటా



సామర్థ్య పరీక్షలో రెండు కొత్త అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. వీటిని విద్యార్థులు బాగా సాధన చేయాలి. రెండవ విభాగం(పార్టు-2)లో ఏడు, ఎనిమిది తరగతుల సిలబస్ నుండి 90 మార్కులకు 90 ప్రశ్నలు ఉంటాయి. గణితం 20 మార్కులు, భౌతిక, రసాయన, జీవశాస్త్రాలకు కలిపి 35 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 35 మార్కులు ఇస్తారు. పరీక్ష ఇంగ్లీష్, తెలుగు భాషల్లో మల్టీపుల్ ఛాయిస్ రూపంలో ఉంటుంది. మండలంలో ఈ ఏడాది ఎక్కువ మంది ఎంపికయ్యే అవకాశం ఉంది. *నాలుగేళ్లలో మూడుసార్లు చిట్యాలదే మొదటి ర్యాంకు...*

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపకార వేతనానికి నిర్వహించే పరీక్షలో గత నాలుగేళ్లలో మూడుసార్లు మండలానికి చెందిన విద్యార్థులే అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాలో మొదటి ర్యాంకును సాధిస్తూ వస్తున్నారు.

*జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోత్సా హం...*

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్‌ను అందజేసి ప్రోత్స హిస్తున్నారు.

## యువత ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

*చిట్యాల రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త*

దేశానికి శక్తి యువతేనని, 1 జనవరి, 2023 నాటికి 18 ఏళ్ల నిండే ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామపంచాయితీ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటు నమోదుతో పాటు మార్పు చేర్పుల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ నమోదు సమయంలో బిఎల్‌వోలు వివరాలను జాగ్రత్తగా రాసుకోవాలని చెప్పారు. సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సి ంహ, నాయబ్ తహసీల్దార్ రాగ్యానాయక్, ఆర్ఐ మల్లిఖార్జున్, బిఎల్‌వో యాదయ్య, విఆర్ఎ గరిషె పారిజాత, నాయకులు మారగోని శివశంకర్‌గౌడ్, రత్నం నర్సి ంహ, నమ్ముల కృష్ణ, బొడిగె ప్రభాకర్, బొడిగె సాయికుమార్, సీమ రాములు, కుంభం రాములు, రెడపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపి బూర

*చిట్యాల రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త*



మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన యువజన సంఘాల నాయకులు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్ తన జన్మదినం సందర్భంగా భువనగిరి మాజీ ఎంపి బూర నర్స య్యగౌడ్‌ను శనివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రశాంత్‌కు శాలువా కప్పి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి నరేష్‌గౌడ్, సిద్దగోని రమేష్, బత్తుల రాజేష్, ఉయ్యాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను సర్వనాశనం చేస్తున్న ఇసుక లారీలు

*మోత్కూర్, నవంబర్ 26 ప్రభాతవార్త :*

మోత్కూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా అనుమతిలేని ఇసుక లారీలు ప్రయాణించి రహదారులన్నీ పూర్తిగా నాశనం అయ్యాయని, ఇసుక లారీలను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మండల తహాశీల్దార్‌కు మోత్కూర్ మున్సి పల్ కమీషనర్ శ్రీకాంత్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఇసుక లారీలు బస్వాపూర్, ఇతర ప్రాజెక్టుల పేరుమీద దొంగ వేబిల్ తీసుకుని అక్రమంగా హైదరాబాద్‌కు ఇసుక తరలిస్తూ అక్రమంగా కాంట్రాక్టర్లు డబ్బులను అందుకుంటున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మినర్సి ంహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రాంచంద్రుగౌడ్, యూత కాంగ్రెస్ మండల అద్యక్షులు కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.సమీర్, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ దినోత్స వాన్ని శనివారం పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం కళాశాల ప్రిన్సి పాల్ విజయబాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న ధర్మాలు, విభిన్న మతాలు ఉన్నాయని అందరికీ సమన్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యునిట్ 1,2 వి.జ్యోతి, సాయివర్దన్, అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లేశం కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

*గుండాల, నవంబర్ 26 ప్రభాతవార్త :*



విద్యుత్ ప్రమాదానికి గురై గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలో చనిపోయిన రావుల మల్లేశం కుటుంబాన్ని అన్ని విధాలా కాంగ్రెస్ పార్టి పక్షాన ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ బీర్ల అయిలయ ్య అన్నారు. శుక్రవారం ఆయన మృతుని కుటుంబాన్ని స్వగ్రామంలో పరామరి ్శంచారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ తరపున రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొర్న నరేష్, నాయకులు ఆకుల అంజనేయులు, బందెల ప్రమోద్, ఆకుల మహేందర్, బొడ్డు లింగస్వామి, పరమేష్, ఉదయ్, సోమయ్య, బందెల పరుషురాములు, ఎర్ర ఎల్లేశ్, ఎర్ర పరుషురాములు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*వలిగొండ, నవంబర్ 26 ప్రభాతవార్త :*

మండలంలోని మొగిలిపాక గ్రామంలో 55 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, అండర్ డ్రైనేజి పనులను శనివారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్తులు ఆయన కొలాటం, ఒగ్గు కళాకారుల నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహకారంతో మండలాన్ని అన్ని హంగులతో, అన్ని మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి పరుస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, ఎంపిటిసి టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, మత్స్యగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, మొగిలిపాక రమేష్, పిఏసిఎస్ అరూరి చైర్మన్ చిత్తటి వెంకట్‌రాంరెడ్డి, జక్కుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## యనగంటితండాలో 'దివీస్' ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలం యనగంటితండాలో శనివారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో తంగడపల్లి పిహెచ్‌సి, జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్‌ల సమన్వయంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచు కె.నర్సింహా నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు దివీస్ యాజమాన్యం ఇంటి ముంగిట కార్పోరేట్ స్థాయిలో వైద్యంను అందించి ఉచితంగా మందులను అందించడం పట్ల గ్రామ ప్రజల పక్షాన ఆయన దివీస్ యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని సీజనల్ వ్యాధులను అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డివెహెచ్ఓ ఎల్.యశోద మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు విధిగా రక్త పరీక్షలను



నిర్వహించుకుని సీజనల్ వ్యాధులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డా॥సుమన్ కల్యాణ్, డా॥మోదుగు శివప్రసాద్‌రెడ్డి, డా॥హర్ష, డా॥అశ్విన్, డా॥జోష్న, డా॥రవీందర్‌లు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## నారాయణపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 26 (ప్రభాతవార్త)

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్మార్ట్ ఫుర్ డిజిటల్ ఎంపవర్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సుమారు 250 మందికి కంటి పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. చూపు తగ్గిన వారికి రాయితీపై కళ్ల జోళ్లను అందించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న సుమారు వంద మందికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్‌పూర్ డిజిటల్ ఎంపవర్మెంట్ ఫౌండేషన్ నిర్వాహకులు చిలువేరు సైదులు, టిఆర్ఎస్‌వి మండల సోషల్ మీడియా కన్వీనర్ కానుకురిత శివకుమార్, గణం నర్సింహా, ఫౌండేషన్ మేనేజర్ రాధిక, కో-ఆర్డినేటర్ వంశీ, లేజర్ కంటి ఆస్పత్రి వైద్యులు నితీష్ నారాయణ, శ్రీకాంత్, శరత్, సాయి, వాసు, రవికాంత్, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## బాలాజీ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం..

చౌటుప్పల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సన్నిదానంలో అయ్యప్ప భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం శనివారం నాటికి 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తాటిపాముల శివకృష్ణ-పవిత్ర దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తొర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, చొప్పోజు మల్లేశంచారి, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో..

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రామసాని రఘురాంరెడ్డి-దివ్య దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, పాశం రాంనర్సింహారెడ్డి, తాడూరి పరమేష్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బోరెం రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మలిగె శ్రీను, జెల్లా మురళి, స్వామాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, జంగమ్, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

## దాతృత్వం చాటుకున్న దివీస్ ఉద్యోగులు

చౌటుప్పల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)

సొంత వారికి సహాయం అందించని ఈ రోజుల్లో కాళ్ళ కోల్పోయి కుటుంబ పోషణ భారంగా ఉన్న విషయం తెలుసుకున్న దివీస్ ఉద్యోగులు ఆ కుటుంబానికి తమవంతు అండగా ఉండాలన్న లక్ష్యంతో సమకూర్చిన 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందించి దాతృత్వంను చాటుకున్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లికి చెందిన పోలోజు బ్రహ్మాచారి గత ఏడాది అనారోగ్యం కారణంగా కాలుని కోల్పోయాడు. దీంతో ఆ కుటుంబ పోషణ భారంగా మారి కష్టాల్లోకి వెళ్లింది. ఈ విషయం తెలుసుకున్న దివీస్ ఉద్యోగులు దివ్వెల నాగేశ్వర్‌రావు తన సహ ఉద్యోగులతో కలిసి బియ్యం,



నిత్యవసర సరుకులు సమకూర్చగా, శనివారం స్థానిక కౌన్సిలర్ ఆలె నాగరాజు చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జె.రామకృష్ణ, నెల్లి క్రిష్ణంనాయుడు, ఆర్.భాస్కర్‌రావు, బి.గోపి, కె.దుర్గారావు, కె.రమేష్, ఆర్.భుజంగరావు, సుర్కంటి బాల్‌రెడ్డి, రాచకొండ శ్రీనివాస్‌చా తదితరులున్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

మఠంపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త)

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్త దొనబండతండాలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బాణోతు బాబు (35) వరి మొక్క చల్లేందుకు వెళ్లి మోటార్ వేసేందుకు వెళ్లగా అక్కడే తెగి పడి ఉన్న విద్యుత్ వైరును తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్క డే మృతి చెందాడు. ఏవి స్విచ్ ఏర్పాటు చేయాలని గతంలో పలు మార్లు విద్యుత్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ వారు ఏవి స్విచ్ ఏర్పాటు చేయకపోవడం వల్లనే రైతు మృతి చెందాడని బంధువులు



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త)

మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో



పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భాదితునికి ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల రూరల్, నవంబర్ 26 (ప్రభాతవార్త)



మండలంలోని నెరడ గ్రామానికి చెందిన జనపాల గోపాల్ గత కొంత కాలంగా కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నాడు. ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక స్పెషల్ కరస్పాండెంట్ దండె యోహాన్ ద్వారా విషయం తెలుసుకున్న కెకెఆర్ఎం ట్రస్టు ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కుసుమ భోగరాజు, అదే విధంగా తన జన్మదినాన్ని పురస్కరించుకుని యార్ల చంద్రశేఖర్‌లు ఒక్కొక్కరు రూ. 5 వేలు చొప్పున సమకూర్చిన నగదును శనివారం భాదితునికి ఆయన ఆర్థిక సాయంగా అందజేశారు. వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడవలసిన కొడుకే కోన్నేళ్లుగా మంచానికే పరిమితం కావడం మనసును కలచివేసిందన్నారు. గోపాల్ కుటుంబానికి మరింత ఆర్థిక సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని భోగరాజు కోరారు.

## చండూరు హై స్కూల్ విద్యార్థుల కథలు ఎంపిక

చండూరు టౌన్, నవంబర్ 26 (ప్రభాతవార్త)

బాల చెలిమి, చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో వేదకుమార్ సంపాదకత్వంలో వెలువడిన హిందీ కథల సంపుటిలో మన నల్లగొండ జిల్లా నుండి కథలకు చోటు లభించింది. చండూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం. మల్లేశ్వరి, టి. కార్తీక్ తెలుగులో రాసిన కథలు హిందీలోకి అనువాదం చేయబడినాయి. గైడ్ టీచర్‌గా పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి వ్యవహరించారు. మల్లేశ్వరి రాసిన కథలోని బొమ్మను పుస్తకం ముఖచిత్రంగా తీసుకోబడింది. ఈ కథల సంపుటిలో వేర్వేరు జిల్లాలకు చెందిన మొత్తం 21 కథలు ఉన్నాయి. విద్యార్థులు రాసిన కథలు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు ఈ కథల పుస్తకాలు అందజేయబడినాయి.

## మాజి గ్రంథాలయ చైర్మన్ ఆత్మహత్య

వలిగొండ, నవంబర్ 26 (ప్రభాతవార్త) :



వలిగొండ మాజి గ్రంథాలయ చైర్మన్ పల్లెర్ల ప్రకాష్ క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం మల్లేపల్లికి చెందిన ప్రకాష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున అక్కా చెల్లెల్ల చెరువు వద్ద ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం ముందు క్రిమి సంహారక మందు తాగి మృతిచెంది పడిఉండగా వాకింగ్‌కి వెళ్లిన వారు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి మృతుని తండ్రి పల్లెర్ల ముత్యాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులు ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## గర్భిణీలకు సీమంతం

మఠంపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త)

మండలంలోని పెదవీడు గ్రామంలో రెండవ అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సీమంతం కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు,



ఆయాలు, పలువురు మహిళలు పాల్గొని సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామసర్పంచ్ కుతుబ్, అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి, అంగన్‌వాడీ ఆయా కవిత, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

*భువనగిరి టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త :*

73వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దళిత శక్తి ప్రోగ్రాం ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ మహారాజ్ పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి మాట్లాడుతూ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రాజ్యాంగ రచన చేసి ముసాయిదా కమిటీకి అప్పగించిన రోజు 1949 నవంబర్ 26 ఈ దేశ ప్రజలకు పుట్టినరోజు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాగం అని, ఈ రాజ్యాంగం చాలా గొప్పదని కానీ ఈ దేశంలో అగ్రకులాల పాలకులు రాజ్యాంగాన్ని అమలు కానివ్వడంలేదని అన్నారు. కేవలం 10 శాతం మాత్రమే రాజ్యాంగం అమలవుతుందని, ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన లేకనే ఓటు అమ్ముకుంటున్నారని అన్నారు.




రాజ్యాంగం ప్రజలకు పరిచయం చేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గాలయ్య మహారాజ్, నర్సింగ్ మహారాజ్, జిల్లా నాయకులు శాంతికుమార్ మహారాజ్, శ్రీను యాదవ్, శివ మహారాజ్, వివిద మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటిద్దాం

*భువనగిరి టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త :*

హింస లేని సమాజ స్థాపన కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమండ్ చేశారు. నవంబర్ 25న అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం నుంచి డిసెంబర్ 10న జరిగే మానవ హక్కుల దినోత్సవం వరకు ఐద్వా ఆద్వర్యంలో సెమినార్లను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలికల హాస్టల్‌లో హింస లేని సమాజ స్థాపన అంశంపై ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమని అధ్యక్షతన నిర్వహించిన సెమినార్లో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. సమాజంలో స్త్రీలు, పురుషులతో సమానంగా చదువుతూ అన్ని రంగాల్లో పనిచేస్తూ ముందుకు



పోతున్నా ఇంకా వివక్ష కొనసాగడం దుర్మార్గమన్నారు. స్త్రీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా హింస ఎదుర్కొంటున్నారని ఐక్యరాజ్యసమితి గణాంకాలు తెలుపుతున్నా, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. ఈ సెమినార్‌లో జిల్లా సహాయ కార్యదర్శి దాసరి మంజూల, హాస్టల్ వార్డెన్ స్వరాజ్యం, బాలికలు పాల్గొన్నారు.

## బస్సులను నడపాలని ధర్నా

*భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

భువనగిరి జిల్లాలో ఉన్న బస్సు సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో విద్యార్థులతో కలిసి చాలు సారో బస్సులు నడుపుసారో స్పందించు సారో మా చదువులు ఆగం చేయకుసారో అని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పలుమార్లు బస్సు సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి పలు దఫాలుగా తీసుకుపోయినప్పటికి సమస్యలు మాత్రం పరిష్కరించడంలేదన్నారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ కూడా బస్సు సమస్యలపై పరిశీలన చేసి విద్యార్థుల సమస్యలుఎ




పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు చింతల శివ, బుగ్గ ఉదయ్‌కుమార్, ఈర్ల కార్తీక్, సాయికుమార్, అర్చన, నందిని, హుస్సెన్, వెంకటరమణ, లక్ష్మి, అఖిల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలి

*భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

18 సంవత్సరాలు పూర్తయిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మండలంలోని రాయగిరి గ్రామంలో 49,50 ఓటరు నమోదు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు, ఓటరు సవరణ కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. అలాగే తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో 76,77 ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన కావ్య అనే ఓటరుకు నమోదు ఫారం నెం.6ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26,27 తేదిల్లో, డిసెంబర్ 3,4 తేదిల్లో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతీ ఒక్కరూ తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ లెవల్



అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే ద్వారా ఓటు నమోదు చేయాలని, చనిపోయిన వారి వివరాలు జాబితా నుండి తొలగించాలన్నారు. ఓటరు శిభిరాల వద్ద బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి తహశీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి

*భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్దం కావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాల్‌రాజ్ గౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం సుందరయ్య భవన్‌లో రైతుసంఘం భువనగిరి మండల 7వ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తున్న మోడి విదానాలకు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. గునుగుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభల్లో దేశంలో మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల మూలంగా వ్యవసాయ రంగం దెబ్బతింటుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు పెట్టుబడికి తెచ్చిన అప్పులు తీరక ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న




సమస్యలపై పోరాటాలు రూపొందించడం కోసం ఈ నెల 27,28,29 తేదిల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు జిట్టా అంజిరెడ్డి, దయ్యాల నర్సింహా, ఉడుత విష్ణు, సింగిరెడ్డి భూపాల్‌రెడ్డి, తోటకూరి మల్లేశం, మోర మోహన్‌రెడ్డి, చుక్క మల్లేశం, మట్టిపల్లి శ్రీనివాస్, పూరం నాగయ్య, పల్లెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అజ్మాపురం గ్రామంలో పోడు భూముల సమస్యల పై గ్రామసభ

*పెద్దఅడిశర్లపల్లి,నవంబర్26,ప్రభాతవార్త:*



మండలంలోని అజ్మాపురం గ్రామపంచాయతీ కార్యలయంలో సర్పంచ్ ఆదిరాల నాగేష్ ఆద్వర్యంలో పోడు భూముల సమస్యలపైన గ్రామసభను శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దరాఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ అర్హత కలిగి ఉన్న వారికి పోడు భూముల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమణీశ్రీనివాస్, ఎప్ఆర్‌సీ కమిటి చైర్మన్ వస్కుల కృష్ణయ్య, వస్కుల ముత్యాలు, పిఏసీఎస్ డైరెక్టర్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు అశోక్, వినోద్, గోవర్ధన్ తదితరులు పాల్గోన్నారు.

## వైఎస్ఆర్‌టిపిలో బారీ చేరికలు

*భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :*



పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన యువకులు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్శితులై 50 మంది యువకులు పార్టీ జిల్లా అధ్యక్షులు అతహార్ ఆద్వర్యంలో శనివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి అతహార్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పుట్టిందే ప్రజల పక్షాన పోరాటం చేసి సమస్యలను ఎత్తిచూపడం కోసమని, సమస్యలే పార్టీ ఎజెండా అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత పటిష్టపరిచి ప్రజల సమస్యలపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అ ధ్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, యూత్ కార్యదర్శి రాఖేష్, వసీం తదితరులు పాల్గోన్నారు.

## ఈ నెల 28న ఫుడ్ లైసెన్స్ మేళా

*భువనగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని చిన్నపెద్ద ఆహార వ్యాపారస్తులు నవంబర్ 28న నిర్వహించే ఫుడ్ లైనెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. ఫుడు సెఫ్టీ కమీషనర్ ఆదేశాల అనుసారం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జోతిర్మయి పర్యవేక్షణలో లైసెన్స్ మేళాను చిట్యాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించడం జరుగుతుందని, వ్యాపారస్తులు తమవెంట ఆదార్ కార్డు, దుకాణం యొక్క టైం టేబుల్, పాస్‌ఫోట్ సైజ్ ఫోటో, మున్సిపల్ లైసెన్స్ వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని కిరాణం, జనరల్ స్టోర్, సూపర్‌మార్కెట్, డాబాలు, హోటల్, రెస్టారెంట్, టిఫిన్ సెంటర్స్, బేకరీలు, స్వీట్ షాపులు, ఆహార టిఫిన్ సెంటర్లు, ఆహార తోపుడు బండ్లు, చిన్న పెద్ద ఆహార వ్యాపారం చేసేవారు రిజిస్ట్రేషన్ చేసుకుని వెంటనే లైసెన్స్ పొందాలన్నారు. లైసెన్స్ లేనియడల రూ.5 లక్షల జరిమాన, 6 నెలల జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని నల్లగొండ, యదాద్రి భువనగిరి జిల్లా వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఓటరు నమోదుకు విశేష స్పందన

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

మండలంలోని వివిద గ్రామాల్లో పౌరులు తమ ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో పాల్గొని ఓటును నమోదు చేసుకున్నారు. మండల వ్యాప్తంగా 49 పోలింగ్ స్టేషన్‌లలో ఓటరు నమోదు ఫారం 6ను 133 దఖాస్తులు, ఫారం 8 సవరణ 13 దరఖాస్తులు అందినట్లు మండల తహశీల్దార్ మీరాబాయి తెలిపారు. పోలింగ్ బూత్ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 26 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యావేత్తలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులు అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. అదే విధంగా మిర్యాలగూడ ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యయుత సుస్థిర పాలన, సమగ్రతకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ప్రమాణికమన్నారు. అన్ని వర్గాల సంక్షేమం సమగ్ర అభివృద్ధికి పాలకులు రాజ్యాంగాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఎపిఎం పయిడిమర్రి శిరీష, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ఇసి కళావతి, టెన్నికల్ టిఎలు పురుషోత్తం, రాజేశ్వరి, రేణుక, అండాలు, పంచాయతీ కార్యదర్శులు, టైపిస్ట్ ఫిరోజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే



విధంగా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ టూటౌన్ సిఐ నిగిడాల సురేష్ అధ్వర్యంలో సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా పట్టణంలోని ఎఫ్‌సిఐ గోదాంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ ప్రధాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నీరు కారచ్చడానికి విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయని, రాజ్యాంగ అంశాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మాడ్గుల శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత విజ్ఞాన సార్వభౌముడైనటువంటి పేదోడి తలరాతను మార్చే గంధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందిస్తే సింబల్ అఫ్ నాలెడ్జ్‌గా యావత్తు ప్రపంచమే గుర్తించినా భారతదేశంలో అంబేద్కర్ అడుగడుగున అవమానాలకు గురవుతున్నారన్నారు. నేట తరానికి రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగేలాగా పాఠ్యపుస్తకాల్లో ఒక అంశంగా చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ ఎజిఎం భగవాన్‌నాయక్, ఎఎంలు ప్రభుదాస్, రమేష్, సత్యప్రసాద్, గంధం కిరణ్, ఎస్‌సిఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా భారత రాజ్యాంగం వైవిధ్యం నుండి వైరుధ్యాలతో నడుస్తుంది. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీకళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ నేటితరం యువత రాజకీయాత్మకంగా అలోచించగలిగితే బాధ్యతాయుమైన ప్రభుత్వాలు ఏర్పడుతాయన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులుమధు, శ్రీనివాస్,



నాగయ్య, దుర్గయ్య, ప్రవీణ్, కృష్ణ, దశరథరెడ్డి, ప్రభాకర్, జ్యోతి, సునిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణ రైతుమార్కెట్ దగ్గర డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శనివారంఎస్‌సి,ఎస్‌టి, బిసి నాయకులు మారం శ్రీనివాస్, వస్కుల మట్టయ్య, కొండేటివెంకటేశ్వరు తదితరులు పూలమాలలువేసిఘనంగా నివాళులర్పించారు.. పాల్గొన్నారు. త్రిపురారం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో వివిధ దేశాలలో రెండున్నర ఏళ్ల పాటు అధ్యయనం చేసి అయా దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించిన అనంతరం భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగం ఉండాలనే సంకల్పంతో రూపొందించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న అమోదం పొందింది. దానికి గుర్తుగా దేశం యావత్తు భారతరాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయంలో, స్థానిక సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులుమధు, శ్రీనివాస్, నాగయ్య, దుర్గయ్య, ప్రవీణ్, కృష్ణ, దశరథరెడ్డి, ప్రభాకర్, జ్యోతి, సునిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణ రైతుమార్కెట్ దగ్గర డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శనివారం ఎస్‌సి,ఎస్‌టి, బిసి నాయకులు మారం శ్రీనివాస్, వస్కుల మట్టయ్య, కొండేటి వెంకటేశ్వర్లు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వస్కుల గోపి, రామాంజ, సందీప్, ఎడ్విన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో వివిధ దేశాలలో రెండున్నర ఏళ్ల పాటు అధ్యయనం చేసి అయా దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించిన అనంతరం భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగం ఉండాలనే సంకల్పంతో రూపొందించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న అమోదం పొందింది. దానికి గుర్తుగా దేశం యావత్తు



భారతరాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయంలో, స్థానిక సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, తదితర కార్యాలయాలో నిర్వహించిన భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండమ్మ, ఎంపిఓ బిక్షంరాజు, ఎపిఎం అశోక్‌కుమార్, ఎస్ఐ గుండు శోభన్‌బాబు, ఎఎస్ఐ సట్టు రామయ్య, నాయబ్ తహశీల్దార్ గాదె సైదులు, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య, పంచాయతీకార్యదర్శులు పట్టెం బిక్షపతి,

## పేద యువతులకు వరంకళ్యాణలక్ష్మి పథకం

### మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 26 ప్రభాతవార్త*

పేదింటి యువతుల పెళ్లిలకు ప్రభుత్వం అందించే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు వారికి వరంలాంటివని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ఎఆర్‌గార్డెన్స్‌లో మిర్యాలగూడ పట్టణ, మండలం, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన 248మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల 48లక్షల 28వేల 768 విలువ గల చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో . అర్హులైన వారందరికి ప్రభుత్వ . సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా పెద్దపీట వేసి నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికన రహదారులు, లిఫ్ట్ ఇరిగేషన్‌లతో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), తహశీల్దార్ అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, ధనావత్ బాలాజీనాయక్, పోకల శ్రీవిద్యరాజు, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ జేరిపోతుల రాములుగౌడ్, మండల అర్‌ఎస్‌ఎస్ అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, అర్ఐ శ్యామ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు, పాల్గొన్నారు.



## అడపిల్లలకు అపురూప కానుక కళ్యాణలక్ష్మి,షాదిముబారక్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 26:*



పేదింటి అడపిల్లలకు సీఎంకేసీఆర్ అందిస్తున్న అపురూప కానుక కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి(సాగర్) మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు 20,02,320 విలువ గల చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెకునటకకలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఅర్‌దే అన్నారు. అనంతరం లబ్ధిదారులు ధరకాస్తు చేసుకునేటప్పుడు జాప్యం జరుగుతుందదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, పోతుగంటి తిరుమల్, సీనియర్ నాయకులు బాబురావునాయక్, సాంబశివారెడ్డి, ఎంపీటీసీ భార్గవి, శ్రీనివాస్‌రెడ్డి, జటావత్ సుజాతపాండునాయక్, స్వాతిబుగ్గ, పెదమాము కాశయ్య, తుడుం రమణ, ముత్తయ్య, రమావత్ జోగానాయక్, జంగాల లక్ష్మమ్మ, నయీమ్‌పాషా, రూప్లానాయక్, గాసిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బహిరంగ సభను జయప్రదం చేయాలిః కూన్‌రెడ్డి నాగిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 26:*



నేడు నల్లగొండలో నిర్వహించే తెలంగాణ రైతు బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ రైతుల పెట్టుబడులు పెరిగిపోయి దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయని కనీస మద్దతు ధర కరువై రైతాంగం పీకల్లో అప్పుల్లో మునిగిపోయిందని అవేదన వ్యక్తం చేశారు. పంటల ఇన్సూరెన్స్ పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్పి రూపొందించాలన్నారు. వ్యవసాయ రంగంపై అధారపడుతున్న ప్రజలకు నష్టం చేసే విధంగా కార్పోరేట్లకు కొమ్ముగాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహారిస్తుందని తక్షణమే రైతాంగం ఐక్యంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు రాజకీయాలకతీతంగా లక్షలాది మంది రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

*కొండమల్లేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త*

ఓపెన్ స్కూల్ పదవతరగతి 2022-23 సంవత్సర ప్రవేశాలకు గడువును నవంబర్ 30 తేదీ వరకు పొడిగించినట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ జె.జగదీష్‌కుమార్ మంగళవారం తెలిపారు. చదువు మధ్యలో ఆపేసినవారు,చదువుకోవాలని కొండమల్లెపల్లి ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ తెలిపారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు ఐ.వెంకటేశ్వర్లు 9441163328 సంప్రదించాలని సూచించారు.